ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కాకినాడ
జిల్లా వార్తలు
మంగళవారం 7 జనవరి 2025 | 5





ఇద్దరు యువకుల మృతి బాధాకరం
డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

పిఠాపురం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చి రాజమహేంద్రవరం-కాకినాడ మధ్య గల ఏడీబీ రోడ్డు మీదుగా వెళుతూ ప్రమాదానికి గురై ఇద్దరు యువకులు మరణించడం బాధాకరమని.. ఈ సమాచారం తెలియగానే తీవ్ర ఆవేదనకు గురయ్యాయని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. మృతులు కాకినాడ సమీపంలోని గైగోలుపాడుకు చెందిన మణికంఠ, చరణ్ కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్టు ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల వంతున జనసేన పార్టీ తరఫున ఆర్థిక సహాయం అందజేస్తామని ఆయన ఎక్స్(ట్విటర్) ద్వారా ప్రకటించారు. ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందజేయాలని కార్యాలయ అధికారులకు సూచించినట్టు తెలిపారు. గేమ్‌చేంజర్ ఈవెం ట్‌లో ఇళ్లకు సురక్షితంగా వెళ్లాలని ఒకటికి రెండుసార్లుచెప్పిన విషయాన్ని గుర్తుచేశారు.

ఇక నుంచి ఏడీబీ రోడ్డుపైనే పిఠాపురానికి

కాకినాడ-రాజమహేంద్రవరం నగరాల మధ్య ప్రయాణానికి కీలకమైన ఏడీబీ రోడ్డును గత ప్రభుత్వం ఐదేళ్లపాటు పట్టించుకోలేదని.. కనీసం నిర్వహణ పనులు చేయలేదని, విద్యుద్దీపాలు లేవని పవన్‌కల్యాణ్ విమర్శించారు. దీంతో ఈ రహదారిలో ప్రమాదాలు పెరిగాయని తెలిపారు. ఐదు నియోజకవర్గాలే కాక రెండు జిల్లాల మధ్య ప్రధాన రహదారిగా ఉన్న ఈ రోడ్డు పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి చేపట్టిందని చెప్పారు. అధ్వానంగా ఉన్న ఈ రహదారిని మెరుగుపరిచే పనులు జరుగుతున్న తరుణంలో ఇటువంటి ప్రమాదం జరగడం బాధ కలిగించిందని తెలిపారు. ఇక తాను పిఠాపురం నియోజకవర్గానికి వచ్చేటప్పుడు ఏడీబీ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగించాలని నిర్ణయించుకున్నట్టు పవన్ ప్రకటించారు.

మంచినీటి సరఫరా నిలుపుదల

కార్పొరేషన్(కాకినాడ), జనవరి 6(ఆంధ్రజ్యోతి): సామర్లకోట నుంచి శశికాంత్ నగర్ ఫిల్టరేషన్ ప్లాంట్‌కు వచ్చే రా వాటర్ 1500 ఎంఎం మెయిన్ లైన్ లీకవడంతో పైపులైన్ మరమ్మతులు చేసేందుకు ఈనెల 8, 9 తేదీల్లో మంచినీటి సరఫరా నిలుపుదల చేస్తామని కాకినాడ నగరపాలకసంస్థ ఎస్ఈ తెలిపారు. 10న ఉదయం మంచినీటి సరఫరా యథావిధిగా ఇస్తామన్నారు. శశికాంత్‌నగర్, శ్రీ విద్యకాలనీ(డీమార్టు), భాస్కర్‌నగర్,దుమ్ములపేట, సాంబమూర్తినగర్,ఏఎంజీ శ్రీనివాస బ్యాంకుకాలనీ(గైగోలపాడు) 1 నుంచి 13, 49, 50వార్డుల ఏరియాల పరిధిలో ఉన్న ప్రజలు ముందస్తుగా మంచినీటిని నిల్వ చేసుకుని నగరపాలకసంస్థకు సహకరించాలని కోరారు. మంచినీరు అత్యవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీరు పంపేందుకు 9848471415, 6301387834, 9676770461, 7382042977 నెంబర్లను సంప్రదించాలన్నారు.

కలెక్టరేట్‌కు 339 అర్జీలు



అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

కలెక్టరేట్(కాకినాడ), జనవరి 6(ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్‌లో సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల్లో నమోదైన అర్జీలను సంతృప్తికరంగా పరిష్కరించాలన్నారు. మొత్తం 339 అర్జీలు వచ్చాయి. వీటిని ఆయా శాఖలకు పరిష్కారం నిమిత్తం పంపించారు. అర్జీల స్వీకరణలో జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు, జడ్పీ సీఈవో లక్ష్మణరావు, హౌసింగ్ పీడీ సత్యనారాయణ, కేఎస్ఈజడ్ ఎస్డీసీ కేవీ రామలక్ష్మీ పాల్గొన్నారు.

పోలీస్ గ్రీవెన్స్‌కు 49 అర్జీలు

కాకినాడ క్రైం, జనవరి 6(ఆంధ్రజ్యోతి): పోలీస్‌స్టేషన్‌లకు వచ్చే బాధితుల సమస్యలను అధికారులు పరిష్కరించాలని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 49మంది అర్జీదారులు సోమవారం పోలీస్ గ్రీవెన్స్ సెల్‌ను ఆశ్రయించారు. ఫిర్యాదుదారుల గోడు విన్న ఎస్పీ స్పందించి సంబంధిత పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఫిర్యాదుదారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ట్రైనీ ఏఎస్పీ సుస్మిత, ఎస్బీ డీఎస్పీ శ్రీరామకోటేశ్వరరావు పాల్గొన్నారు.



అర్జీదారుల గోడు వింటున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

రోడ్డు చేంజర్.. కూటమి



శరవేగంగా : సాగుతున్న ఏడీబీ రోడ్డు నిర్మాణపనులు

కూటమి వచ్చింది.. ఏడీబీ రోడ్డు బాగుపడింది

ప్రభుత్వం మారింది.. రోడ్డూ మారింది.. అదేమిటంటారా.. రోడ్లకు ప్రభుత్వానికి చాలా దగ్గర సంబంధం ఉంటుంది.. అది నిరూపించిందే.. రాజానగరం- సామర్లకోట ఏడీబీ రోడ్డు.. 2018లో టీడీపీ ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.. 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.. అంతే రోడ్డుకు శని పట్టుకుంది.. ఐదేళ్లూ కదల్లేదు.. రోడ్డంతా గోతులే.. ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.. ఎంతో మంది గాయాలపాల య్యారు. ఎన్నో వాహనాలు పనికిరాకుండా పోయాయి.. ఆ రోడ్డులో వెళ్లాలంటేనే భయపడేవారు.. మళ్లీ 2024 వచ్చింది.. ప్రభుత్వం మారింది.. వైసీపీ హయాంలో ఐదేళ్లు సాగని పనులు .. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పునఃప్రారంభమయ్యాయి.. ప్రస్తుతం పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పుడీ రోడ్డు సంగతెందుకంటారా.. శనివారం రాత్రి వేమగిరిలో జరిగిన గేమ్ చేంజర్ సినిమా ప్రీరిలీజ్ వేడుకకు హాజరై తిరిగి కాకినాడ వెళుతుండగా జరిగిన ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన ఈ రోడ్డుపై అందరి దృష్టి పడేలా చేసింది. సాక్షాత్తూ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రమాదంపై తీవ్ర దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ఈ రహదారి నిర్మాణంలో గత ప్రభుత్వ వైఫల్యం గురించి ప్రస్తావించారు. దీనిలో భాగంగా ప్రస్తుతం రోడ్డు నిర్మాణ పనులపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

- వైసీపీ హయాంలో ఐదేళ్లూ నరకమే
- వందలాదిగా ప్రమాదాలు
- గాలిలో కలిసిన ప్రాణాలు
- వేలాది మందికి గాయాలు
- పట్టించుకోని పాలకులు
- 2018లో పనులు ప్రారంభం
- ప్రభుత్వం మారి ఆగిన పనులు
- కూటమి ప్రభుత్వంలో దృష్టి
- శరవేగంగా నిర్మాణ పనులు
- శనివారం ప్రమాదంతో కదలిక

సామర్లకోట/రంగంపేట/రాజానగరం జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ఏడీబీ రోడ్డును తలచుకుంటే చాలు అటుగా తిరిగేవారెవరైనా అయ్యబాబోయ్ ఆ రోడ్డా అనకమానరు.. ఎందుకంటే అంత అధ్వానం.. గత ఐదేళ్లలో ఎంతో మంది ప్రాణాలను బలితీసుకున్న రోడ్డు అది. అయినా గత వైసీపీ ప్రభుత్వంలో కనీస చలనం లేదు. ఐదేళ్ల ఆ రోడ్డు గోతులతోనే నిండి ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో రోడ్డుకు మహర్దశ వచ్చింది.వేగంగా రోడ్డు నిర్మాణపనులు సాగుతున్నాయి. దీంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం హైవే-కాకినాడ పోర్టుకు అనుసంధానం చేస్తూ రాజానగరం నుంచి కాకినాడ వాకలపూడి లైట్‌హౌస్ వరకూ ఏడీబీ (ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ రహదారి) రోడ్డును నిర్మించారు. 1991లో ఆసియా అభివృద్ధి బ్యాంకు నిధులతో ఈ రహదారిని 52 కిలోమీటర్ల మేర ఎంతో పటిష్ఠంగా నిర్మించారు.

వై..చీప్ పాలన

గతంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కేంద్రంగా ఉన్న కాకినాడ నుంచి వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు పెరగడం, రాజమహేంద్రవరం ఎయిర్ పోర్టుకు ఈ రహదారి అనుసంధానమై ఉండడం వల్ల రోజురోజుకు వాహనాల రద్దీ పెరగడం వల్ల రాజానగరం నుంచి సామర్లకోట వరకు నాలుగు లేన్ల రహదారిగా అభివృద్ధి చేయాలని 2014లో టీడీపీ, బీజేపీ కూటమి ప్రభుత్వం ప్రతిపాదనలు తెచ్చింది. తదనంతరం 2018లో ఉమ్మడి జిల్లాలో రాజానగరం, రంగంపేట మీదుగా పెద్దాపురం, సామర్లకోట, రైల్వే వంతెన వరకు నాలుగు వరుసలుగా 30 కిలోమీటర్ల పొడవైన రహదారి నిర్మాణానికి నాబార్డు నిధులు రూ.300 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో కాంట్రాక్టర్ పనులు చేపట్టి కొంత వరకు పూర్తి చేశారు.మొత్తం రూ.250 కోట్ల వరకు నిధులు విడుదలయ్యాయి.2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బిల్లులు మంజూరులో జాప్యంతో పనులు నెమ్మదించాయి.ఈ రహ దారి విస్తరణ పనుల్లో భాగంగా ఇరువైపులా లోతుగా తవ్విన ప్రాంతాల్లో గోతులు పూడ్చి పెట్టకుండా వదిలిపెట్టడంతో ప్రయాణికులు తరచూ ప్రమాదాల బారిన పడిన ఘటనలు ఉన్నాయి. వాహనాలు అదుపుతప్పి రహదారిపై తిరగబడి ట్రాఫిక్ నిలిచి ప్రయాణికులు అవస్థలు చవిచూశారు. వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల ఈ రహదారి నిర్మాణ పనులను పూర్తిగా గాలి కొదిలేసింది. దీంతో రహదారిపై ఏర్పడిన భారీ గోతులకు వాహనాలు ధ్వంసమైన దాఖలాలున్నాయి.ఎత్తు పల్లాల, గతుకుల కారణంగా ప్రయాణికులు ఈ రోడ్డుపై పడుతూ- లేస్తూ ప్రయాణం సాగించక తప్పలేదు.ఎన్నికల ముందు అప్పటి సీఎం జగన్ ప్రచారయాత్ర ఈ ఏడీబీ రోడ్డు మీదుగానే సాగింది. నాడు రహదారి బాగుపడుతుందని అంతా ఆశించారు.కానీ కనీసం మరమ్మతు పనులు చేయకపోవడంతో వాహనదారుల్లో నిరాశే మిగిలింది. నిత్యం ఈ రహదారిపై ప్రయాణించే వివిధ కళా శాలలకు చెందిన విద్యార్థులు, ప్రయాణికులు నరకం చూశారు. కాకినాడ-రాజమహేంద్రవరం నాన్ స్టాప్ బస్సులు అనేకసార్లు ఈ రోడ్డులో గోతుల్లో ఇరుక్కుపోయిన ఘటనలు ఉన్నాయి. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రూ.45 కోట్ల మేర బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్లకు చుక్కలు చూపించింది. దీంతో వారు తీవ్ర నిరాశకు లోనై రోడ్డు నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆపేశారు. కాంట్రాక్టర్ యంత్రాలను తిరిగి తీసుకెళ్లిపోయారు.

నాడు దారి లేదు..



కూటమి మార్పు ఇది..

కూటమి ప్రభుత్వం వచ్చింది.. వెంటనే రహ దారి నిర్మాణంపై దృష్టి సారించింది. రాజానగరం నుంచి సామర్లకోట వరకు నాలుగు లేన్లుగా నిర్మిస్తున్న ఏడీబీ రోడ్డు పనులు పెద్దాపురం, కోటపాడు, సూరంపాలెం ఆదిత్య దగ్గర పునఃప్రారంభించారు. ప్రస్తుతం గోతులతో వాహనాలు ప్రయాణం ఇబ్బందిగా ఉన్నచోట మరమ్మతులు చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనపర్తి, రాజానగరం, జగ్గం పేట, పెద్దాపురం,కాకినాడ రూరల్ ఎమ్మెల్యేల చొరవతో సీఎం చంద్రబాబు పెండింగ్ బిల్లుల్లు చెల్లించడంతో ఏడీబీ రోడ్డు పనులు పునః ప్రారంభించారు. ప్రస్తుతం పనులు కోటపాడు వద్ద శర వేగంగా సాగుతున్నాయి.ఎక్కడైనా చిన్న గొయ్యిపడినా వెంటనే పూడ్చివేస్తున్నారు.

నేడు దారి చూపుతున్నారు..



జాతీయ విద్యావిధానం వద్దు



యూటీఎఫ్ ఆధ్వర్యంలో కాకినాడ నగరంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

- యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలో వ్యతిరేకించిన మేధావులు,విద్యావేత్తలు
- ఉపాధ్యాయుల హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ధ్వజం
- సాహితీ సదస్సులో నవల ప్రాముఖ్యతపై వివరించిన మహిళలు
- యూటీఎఫ్ ఉపాధ్యాయుల ర్యాలీతో ఎరుపెక్కిన కాకినాడ నగరం

7



ర్యాలీలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు

నారీమణులదే పైచేయి..



- జిల్లాలో పురుషుల కంటే మహిళా ఓటర్లు 25,500మంది అధికం
- 7నియోజకవర్గాల్లో మొత్తం ఓటర్లు 16లక్షల36వేల689మంది
- మహిళా ఓటర్లు 8లక్షల31వేలు, పురుషులు 8లక్షల5వేల500

కాకినాడసిటీ, జనవరి 6(ఆంధ్రజ్యోతి): జిల్లాలో నారీమణులదే పైచేయి అయ్యింది. మూడు నెలల క్రితం ప్రచురించిన డ్రాఫ్ట్ జాబితాతో పోల్చితే తుది జాబితాలో ఈ వ్యత్యాసం కనిపించింది. కాకినాడ జిల్లా డ్రాఫ్ట్ జాబితాను 2024, అక్టోబరు 29న ప్రచురించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓట ర్ల సంక్షిప్త సవరణ-2025 షెడ్యూల్ ప్రకారం తుది జాబితాను సోమవారం ప్రచురించారు. ఈ జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాలు, ఎలక్టోరల్ అధికారి, సహాయ ఎలక్టోరల్ అధికారి కార్యాలయాలు, కలెక్టర్ కార్యాలయంలో అందుబాటులో ఉంచారు. తుది జాబితా ప్రకారం జిల్లాలోని 7నియోజకవర్గాల పరిధిలోని 1640 పోలింగ్ కేంద్రాలలో మొత్తం ఓటర్లు 16లక్షల36వేల689 మంది ఉన్నారు. వీరిలో మహిళల 8లక్షల31 వేలు, పురుషులు 8లక్షల5వేల500మంది ఉన్నారు. దీంతో పురుష ఓటర్లు కంటే స్త్రీ ఓటర్లు 25 వేల500 మంది ఎక్కువగా ఉన్నారు. ఇతరులు 189మంది నమోదయ్యారు. కాగా డ్రాఫ్ట్ జాబితాలో మొత్తం ఓటర్లు 16లక్షల35వేల30మంది ఉండగా, మహిళలు 8లక్షల30వేలఇద్దరు, పురుషులు 8లక్షల4వేల838మంది ఉన్నారు. ఇతరులు 190మంది నమోదయ్యారు. దీంతో తుది జాబితాలో మొత్తం ఓటర్లు 1,659మంది పెరిగారు. వీరిలో స్త్రీలు 998మంది, పురుషులు 662 మంది పెరిగారు. ఇతరులు ఒకరు తగ్గారు. ఈ ఓటర్ల జాబితాతో సంబంధం లేకుండా ఆర్మీ నేవీ తదితర సర్వీస్ ఓటర్లు 817మంది ఉన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా తునిలో మొత్తం ఓటర్లు 2,25,059 మంది కాగా, మహిళల 1,14,113మంది, పురుషులు 1,10,921 మంది, ఇతరులు 25మంది ఉన్నారు. ప్రత్తిపాడులో మొత్తం ఓటర్లు 2,17,649మంది కాగా, మహిళలు 1,10,250మంది,పురుషులు 1,07,378 మంది, ఇతరులు 21మంది ఉన్నారు. పిఠాపురంలో మొత్తం ఓటర్లు 2,36,990మంది కాగా, మహిళలు 1,18,552మంది, పురుషులు 1,18,435మంది, ఇతరులు ముగ్గురు ఉన్నారు. కాకినాడ రూరల్‌లో 2,69,613మంది కాగా, మహిళలు 1,36,009 మంది, పురుషులు 1,33,595మంది, ఇతరులు 9మంది ఉన్నారు. పెద్దాపురంలో మొత్తం ఓటర్లు 2,15,081మంది కాగా, స్త్రీలు 1,09,352మంది, పురుషులు 1,05,716మంది, ఇతరులు 13మంది ఉన్నారు. కాకినాడ సిటీలో 2,41,988మంది కాగా, స్త్రీలు 1,26,175మంది, పురుషులు 1,15,708మంది, ఇతరులు 105మంది ఉన్నారు. జగ్గంపేటలో మొత్తం ఓటర్లు 2,30,309మంది కాగా, మహిళలు 1,16,549మంది, పురుషులు 1,13,747మంది, ఇతరులు 13మంది ఉన్నారు.

కాకినాడకు భారీ పరిశ్రమలు

- రూ.13వేల కోట్లతో గ్రీన్ అమ్మోనియా ప్లాంటు
- దానికి అనుబంధంగా రూ.2,800కోట్లతో రెండు గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ ప్రాజెక్టు
- ఆమోదం తెలుపుతూ జీవోల జారీ
- ఉమ్మడి తూర్పు జిల్లాలో వేలాది మందికి ఉపాధి కలిగే అవకాశం

కాకినాడ, జనవరి 6(ఆంధ్రజ్యోతి): కాకినాడకు రెండు భారీ పరిశ్రమలు రానున్నాయి. గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుతోపాటు దానికి అనుబంధంగా రెండు గిగావాట్ల సామర్థ్యంతో ఎలక్ట్రోలైజర్ ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జీవోలు జారీ చేసింది. ఈ పరిశ్రమలు వస్తే కాకినాడ జిల్లాతోపాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుంది.

క్లీన్ ఎనర్జీ పాలసీతో పరిశ్రమలు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో చేస్తున్న కృషికి ఫలితం కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా రూ.10లక్షల కోట్లతో 7.50లక్షల మందికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది. రాష్ట్రాన్ని క్లీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ప్లాంటుల ఏర్పాటుకు ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు అందించేందుకు ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024ను ప్రకటించింది. దీంతో పలు సంస్థలు భారీ పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వస్తున్నాయి. కాకినాడలో ఇటు వంటి ప్రాజెక్టుల ఏర్పాటు నిమిత్తం గతేడాది అక్టోబరు 28న జాన్ కోకరిల్ గ్రీన్‌కో హైడ్రోజన్ సొల్యూషన్స్ సంస్థ, ఏఎమ్ గ్రీన్ అమ్మోనియా ఇండియా సంస్థ ముందుకు రాగా రెండు నెలల్లోనే ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ ద్వారా పరిశ్రమల స్థాపనకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నదో చాటిచెప్పినట్లయింది.

హైదరాబాద్‌కు చెందిన గ్రీన్‌కోకు అనుబంధంగా ఉన్న ఈ సంస్థలు ఇక పరిశ్రమలు ఏర్పాటుకు పనులు ప్రారంభించనున్నాయి. తద్వారా గత అయిదేళ్లలో నిర్వీర్యమైన పారిశ్రామికరంగానికి ఊతం లభించనుంది. గ్రీన్‌కోకు అనుబంధంగా ఉన్న ఏఎం గ్రీన్ ఇండియా సంస్థ ఒక ఎంఎంటీపీఏ(ఒక మిలియన్ మెట్రిక్ టన్నుల) సామర్థ్యంతో గ్రీన్ అమ్మోనియా హైడ్రోజన్ బేస్‌డ్ గ్రీన్ అమ్మోనియా తయారీ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇస్తూ జీవో నెంబరు5 జారీ చేసింది. దీంతో అనుబంధంగా రెండు గిగావాట్ల సామర్థ్యంతో ఎలక్ట్రోలైజర్ తయారీ సంస్థకు అనుమతిస్తూ జీవో నెం.1 జారీఅయింది. రెండింటికీ రూ.13,500 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే గ్రీన్ సంస్థ కాకినాడలోని ఎన్ఎఫ్‌సీఎల్ ప్లాంటును కొనుగోలు చేసింది. దీంతో స్థానంలో పర్యావరణానికి హాని లేని రీతిలో ప్లాంటును ఆధునికరించి గ్రీన్ అమ్మోనియాను ఉత్పత్తి చేయనున్నారు.దీనికి అనుబంధంగా రూ.2,800 కోట్ల వ్యయంతో రెండు గిగావాట్ల సామర్థ్యంతో ఎలక్ట్రోలైజర్ తయారీ ప్లాంటుకు ప్రభుత్వం ఆమోదం తెలియజేసింది. నీటిలో ఎలెక్ట్రోలైజర్లను ప్రవేశపెట్టి ఆక్సిజన్, హైడ్రోజన్‌ను వేరు చేసి హైడ్రోజన్‌ను గ్రీన్ అమ్మోనియా తయారీలో ఇంధనంగా వినియోగించనున్నారు. ఆక్సిజన్‌ను పారిశ్రామిక, ఇతర అవసరాలకు విక్రయించడం ద్వారా ఆదాయం వస్తుంది. రెండు ప్రాజెక్టులను గ్రీన్‌కో అనుబంధంగా ఉన్న సంస్థలే ఏర్పాటు చేయనున్నాయి. మూడేళ్ల లోగా వీటి నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్దేశించింది. వీటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు, పాలసీల ప్రకారం పలు రాయితీలు ఇస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇసుక ఇబ్బందులను అధిగమించాలి

- జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి నారాయణ సమీక్ష

కాకినాడ సిటీ, జనవరి 6(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇసుక ఇబ్బందులను అధిగమించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరి నారాయణ సూచించారు. జిల్లాలో ఇసుక ఇబ్బందులపై సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి నారాయణ సమీక్షించారు. సరిపడా ఇసుక అందుబాటులో ఉండకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తెచ్చారు. దీంతో కాకినాడ జిల్లాకు దగ్గరగా ఉన్న ఇసుకరీచ్‌ల నుంచి ఇసుకసరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఇన్‌చార్జి మంత్రి సూచించారు. తూర్పుగోదావరి జిల్లాలోని గోదావరి రేవులనుంచి కాకినాడ జిల్లాకు ఇసుక సరఫరా చేయాలన్నారు. ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లా కాటవరం, కోనసీమ జిల్లా కపిలేశ్వరం రీచ్‌ల నుంచి కాకినాడ జిల్లాకు ఇసుక సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

జీజీహెచ్‌లో హెచ్ఎంపీవీ వైరస్ ప్రత్యేక వార్డు 7
10న ఉత్తరద్వార దర్శనం 6

అట్టహాసంగా..


ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

- యానాంలో ప్రజాఉత్సవాలు ప్రారంభం
- ఆకట్టుకున్న ఫల, పుష్ప ప్రదర్శన
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

యానాం, జనవరి 6: యానాం ప్రజాఉత్సవాలు, ఫలపుష్పప్రదర్శనలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడికృష్ణారావు ఆధ్వర్యంలో యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం ఈకార్యక్రమాలు నిర్వహించారు.వీటిని పుదుచ్చేరి సీఎం రంగసామి, స్పీకర్ సెల్వం, ఇతర మంత్రులు, అధికారులు ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విశాఖపట్నానికి చెందిన విక్టరీ ఈవెంట్స్ మేకర్స్ మేడిద విక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని శాస్త్రీయ, నృత్య పోటీలను నిర్వహించారు. యాంకర్ శాంతి తన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. టాటానగర్‌కు చెందిన చౌడాన్స్, ఒడిస్సాకు చెందిన కాంతారప్రదర్శన, కోల్‌కత్తాకు చెందిన ఇండియన్ టాలెంట్ విన్నర్, పల్సర్ బైక్ రమణ, విశాఖపట్నానికి చెందిన విజ్ఞు షాడో ఆకర్షించాయి. ప్రజలు తరలిరావడంతో జీఎంసీ బాలయోగి క్రీడామైదానం జనసంద్రంగా మారింది.

ఫలపుష్ప ప్రదర్శన ప్రారంభం

జీఎంసీ బాలయోగి క్రీడామైదానంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 23వఫలపుష్ప ప్రదర్శన ప్రారంభమైంది. మల్లాడి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అశోక్ అధ్యక్షతన ముఖ్యమంత్రి ఎన్.రంగసామి, స్పీకర్ సెల్వం, మంత్రులు లక్ష్మీనారాయణ, జైకుమార్, తిరుమురుగన్, డిప్యూటీ స్పీకర్ రాజవేలు, ఎమ్మెల్యేలు అర్ముగం, లక్ష్మీకాంత్, ప్రకాష్, భాస్కర్, పరిపాలనాధికారి మునిస్వామి, వ్యవసాయశాఖ డీడీ జె.శివశుబ్రమణియన్ ఈ ఫలపుష్ప ప్రదర్శన ప్రారంభించారు. ఈ ప్రదర్శన మూడు రోజులపాటు జరగనుంది. ఎస్పీ రాజశేఖరన్ నేతృత్వంలో సీఐ షణ్ముగం గట్టి బందోబస్తును నిర్వహించారు. వీటిలో వివిధ రకాల జాతులు ఫలపుష్పాలను ప్రదర్శనకు ఉంచారు.


సీఎం రంగసామికి జ్ఞాపిక అందజేస్తున్న పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి


పూలు, పండ్లతో తయారు చేసిన గుర్రపు బండి


పూలతో జంతువుల ఆకారాల తయారీ



రోజా పూలతో ఐలవ్ యానాం


వివిధ రకాల పూల మొక్కల ప్రదర్శన

హమ్మయ్య.. స్టెల్లా వెళ్లిపోయింది!



కాకినాడ సముద్ర జలాల్లో స్టెల్లా ఎల్ నౌక

- ఎట్టకేలకు కాకినాడ పోర్టు నుంచి బయలుదేరిన స్టెల్లా ఎల్ నౌక
- రేషన్‌బియ్యం ఎగుమతుల ఆరోపణలతో 55 రోజులపాటు నిలిచిన తొలినౌక

కలెక్టరేట్(కాకినాడ),జనవరి6(ఆంధ్రజ్యోతి: కాకినాడ సముద్ర తీరంలో లంగరు వేసుకుని 55రోజులపాటు నిలిచిపోయిన స్టెల్లాఎల్ పనామానౌక సోమవారం తెల్లవారుజామున 2 గంటలకు బయలుదేరింది. కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ అన్ని అనుమతులు ఇవ్వడంతో నౌక పశ్చిమాఫ్రికలో బెనిన్ దేశానికి పయనమైంది. ఈ నౌక 26రోజులపాటు పయనించి బెనిన్ దేశంలో కొటోనా పోర్టుకు చేరుకోనుంది. అక్కడ పోర్టులో ఇక్కడినుంచి తరలించిన బియ్యం అన్‌లోడింగ్ చేస్తారు. ఈనెల 31కి గమ్యం చేరుకుంటుందని నౌక అధికారులు వెల్లడించారు. దీంతో స్టెల్లాఎల్‌నౌక కథ సుఖాంతమైందని వారు అంటున్నారు.

నవంబరు 11న స్టెల్లా నౌక కాకినాడ సముద్రతీరానికి వచ్చింది. దీనిలోకి 32,415 మెట్రిక్ టన్నుల బియ్యం లోడింగ్ చేసిన తర్వాత రేషన్‌బియ్యం ఉన్నాయనే ఆరోపణలతో లోడింగ్ నిలిపివేశారు. తొలుత కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తనిఖీలు చేశారు. తర్వాత డిసెంబరు 4న అధికారుల బృందం తనిఖీలు చేశారు. 12శాంపిళ్లు సేకరించి వాటిని పరీక్షించి పీడీఎస్ బియ్యంగా నిర్ధారించారు. మొత్తంగా 1320మెట్రిక్ టన్నుల బియ్యం ఉన్నట్లు గుర్తించి వాటిని వారంరోజులపాటు శ్రమించి కాకినాడ పోర్టు ఒడ్డుకు చేర్చారు. అనంతరం ఈబియ్యం లోడింగ్ చేసిన సత్యం బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌పై పౌరసరఫ రాలశాఖ 6ఏ కేసు నమోదు చేసింది. కాకినాడ పోర్టు పోలీస్‌స్టేషన్‌లో కూడా కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తు జరుగుతోంది. తర్వాత ఎగుమతికి సిద్ధంగా ఉన్న 19,695 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని లోడింగ్ చేశారు. మొత్తంగా 52వేల మెట్రిక్ టన్నుల బియ్యం లోడింగ్ అవ్వడంతో సోమవారం తెల్లవారుజామున ఈ నౌక పశ్చిమాఫ్రికాకు వెళ్లిపోయింది.

రేషన్‌బియ్యం వల్లే నిలిచిన నౌక

భారీనౌకలో రేషన్‌బియ్యం ఉన్నాయనే కారణంతో కాకినాడ సముద్రతీరంలో తొలిసారి ఒకనౌక 55రోజులపాటు నిలిచిపోయింది.గతంలో ఎప్పుడూ నౌకలు ఆగిపోయిన దాఖలాలు లేవని అధికారులు అంటున్నారు. దీనివల్ల ఎగుమతిదారులకు డెమరేజ్ చార్జీలు భారీగా పడ్డాయని చెప్తున్నారు. పైగా నవంబరు, డిసెంబరు నెలల్లో అధికశాతం రోజుల్లో తుఫాన్ల ప్రభావంవల్ల కూడా అన్‌లోడింగ్, లోడింగ్‌కు తీవ్ర ఆలస్యమైంది. అన్‌లోడింగ్‌కు బార్జిలు వెళ్లినప్పటికీ అల్పపీడనంవల్ల సముద్రం అల్లకల్లోలంగా ఉండడంతో వెనుదిరిగి వచ్చాయి. అనేక రోజులపాటు వాతావరణం అనుకూలించకపోవడంవల్ల రేషన్‌బియ్యం అన్‌లోడింగ్‌కు ఇబ్బందులు పడ్డారు.

ఊపిరి పీల్చుకున్న అధికారులు

స్టెల్లా ఎల్ పనామా నౌక కాకినాడ తీరం నుంచి పశ్చిమాఫ్రికాకు వెళ్లడంతో కాకినాడ జిల్లా అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ప్రతిరోజూ నౌకలో రేషన్‌బియ్యం అన్‌లోడింగ్, తర్వాత లోడింగ్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు పరిశీలన చేయాల్సి వచ్చేది. ఈ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అమరావతిలో ఉన్నతాధికారులకు చేరవేసేవారు. దీనిపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిపెట్టి పనిచేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఎట్టకేలకు నౌక వెళ్లిపోవడంతో హమ్మయ్య అనుకుంటున్నారు.

షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలు.. సమయం మార్పుతో ప్రయాణికుల ఇబ్బంది

- సామర్లకోటలో సమయానికి చేరుకోలేకపోయిన 90మంది ప్రయాణికులు
- అధికారుల చొరవతో రాజమహేంద్రవరంలో మూడుగంటలపాటు నిలిపివేత

రాజమహేంద్రవరం సిటీ/సామర్లకోట, జనవరి 6(ఆంధ్రజ్యోతి): కాకినాడ నుంచి షిరిడీ వెళ్లే సాయినగర్ ఎక్స్‌ప్రెస్ రైలు రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌లో మూడుగంటలపాటు నిలుపుదల చేశారు. వారంలో రెండు రోజులపాటు కాకినాడ నుంచి షిరిడీకి సాయినగర్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు బయలుదేరుతుంది. ఈ రైలు గతంలో కాకినాడలో ఉదయం 6గంటలకు బయలుదేరేది. సామర్లకోట వచ్చేసరికి 6.15గంటలు అయ్యేది. కానీ, జనవరి 1నుంచి కొన్ని రైలు సర్వీసుల్లో సమయాల మార్పులు చేశారు. కాగా, సాయినగర్ రైలు సోమవారం ఉదయం 5:05గంటలకు కాకినాడ నుంచి బయలుదేరింది. 5.25గంటలకు సామర్లకోట చేరుకుని రాజమహేంద్రవరం వెళ్లిపోయింది. అంతకుముందు రిజర్వేషన్ చేసుకున్నవారికి టికెట్లలో పాత సమయమే ఉంది. దీంతో ప్రయాణికులు ఆ సమయానికి ఆలస్యంగా రైల్వేస్టేషన్లకు చేరుకున్నారు. ఇలా కాకినాడ రైల్వేస్టేషన్‌లో కొందరు, సామర్లకోట 95మంది ప్రయాణికులు ఉండిపోయారు. రైలు వెళ్లిపోయిందని తెలుసుకుని కాకినాడ, సామర్లకోట స్టేషన్లలో రైల్వే అధికారులను వారు నిలదీశారు. రిజర్వేషన్లు చేయించుకున్న ప్రయాణికులు రైల్వేస్టేషన్లలో ఉండిపోవడంతో రైల్వేఅధికారులు స్పందించి షిరిడీ ఎక్స్‌ప్రెస్‌ను రాజమహేంద్రవలో ఉదయం 6.15గంటలకు నిలపుదల చేశారు. వీరందరినీ కాకినాడ-తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలులో రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌కు తరలించారు. దీంతో ఉదయం 9గంటల సమయంలో రెండున్నర గంటల ఆలస్యంగా సిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలు తిరిగి బయలుదేరింది. దీంతో బాధిత ప్రయాణికులు ఊరట చెందారు.

వ్రత పురోహితులు సత్ప్రవర్తనతో మెలగాలి

● అన్నవరం ఈవో వీర్ల సుబ్బారావు

అన్నవరం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అన్నవరం సత్యదేవుడి ఆలయం పేరెత్తగానే గుర్తొచ్చేది సత్యనారాయణ స్వామి వ్రతమని వ్రతాలను నిర్వహించే పురోహితులు భక్తులపట్ల సత్ప్రవర్తనతో మెలిగి భక్తుల సందేహాలను విసుగు చెందకుండా నివృత్తి చేయాలని ఈవో వీర్ల సుబ్బారావు సూచించారు. సోమవారం ఆయన వ్రతపురోహిత సూపర్‌వైజర్లతో సమావేశమయ్యారు. ఆదివారం దేవదాయ కమిషనర్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో జరిగిన విషయాలను వారికి వెల్లడించారు. భక్తుల నుంచి ఆలయాలలో సమస్యలు, వారి అసంతృప్తి, తదితర అంశాలను ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ ద్వారా సేకరిస్తామని భక్తులను ఇబ్బందిపెట్టేలా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. కార్యక్రమంలో సహాయకమిషనర్ సీహెచ్ రామ్మోహనరావు, వ్రతపురోహిత సూపర్‌వైజర్లు చామర్తి కన్నబాబు, మంథా శ్రీరామచంద్రమూర్తి, నాగాభట్ల రవిశర్మ పాల్గొన్నారు.


వ్రతపురోహిత సూపర్‌వైజర్లతో సమావేశమైన ఈవో సుబ్బారావు


ఆటో డ్రైవర్లు, యజమానులతో సమావేశమైన ఎస్.ఐ హరిబాబు, ఈఈ రామకృష్ణ

ప్రతి ఆటోడ్రైవర్‌కు తిలకధారణ ఉండాలి

● దేవస్థానం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రామకృష్ణ

రైలు, రోడ్డుమార్గం ద్వారా సత్యదేవుడి ఆలయానికి విచ్చేసే భక్తులను కొండదిగువ నుంచి కొండపైకి చేరవేసే ఆటో డ్రైవర్లు, యజమానులు తప్పనిసరిగా దేవాలయ నిబంధనల మేరకు తిలకధారణ నామం ఉండాలని దేవస్థానం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రామకృష్ణ పేర్కొన్నారు. దేవదాయ కమిషనర్ ఆదేశాల నేపథ్యంలో సోమవారం రత్నగిరిపై వారితో సమావేశమయ్యారు. ఆటోలను ఉదయం 5గంటల నుంచి రాత్రి 9గంటల వరకు అనుమతిస్తామన్నారు. ఆటోలో ముగ్గురు భక్తులను మాత్రమే తీసుకెళ్లాలని, ప్రతిఆటోకు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండడంతో పాటుగా యూనిఫాం ధరించడం, డ్రైవర్ పేరు, వారి ఫోన్‌నెంబరు యాత్రికులకు కనిపించేవిధంగా రాంచడం, భక్తులపట్ల మర్యాదగా ప్రవర్తించడం ఆటోలో ఎవరైనా భక్తుడు లగేజీ మరిచిపోయినట్లైతే దేవస్థానం అధికారులకు అప్పగించి తద్వారా భక్తులకు చేరేవిధంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో ఎస్ఐ హరిబాబు, సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవ స్మార్త, ఆగమ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో నడుపుతున్న సత్యదేవ స్మార్త, ఆగమ పాఠశాల విద్యార్థులు తమ పాండిత్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసాపత్రాలు పొందారు. హైదరాబాద్‌లో శ్రీ జనార్ధనానంద సరస్వతీ స్వామివారి ట్రస్ట్‌లో నిర్వహించిన ప్రవేశ, స్మార్తం, పంచదశకర్మల మౌఖిక పరీక్షలు నిర్వహించగా హాజరైన 21 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈసందర్భంగా ఆగమ పాఠశాల విద్యార్థులను ఈవో వీర్ల సుబ్బారావు అబినందించారు. కార్యక్రమంలో ఆగమ పాఠశాల అధ్యాపకులు ఆరా ద్యుల లక్ష్మీ నరసింహమూర్తి ఏఈవో కొండలరావు ఉన్నారు.


స్మార్త ఆగమ పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న ఈవో సుబ్బారావు



10న సత్యదేవుడి ఉత్తరద్వార దర్శనం

● ఉదయం 5గంటల నుంచి సాయంత్రం 5 వరకు దర్శనభాగ్యం

అన్నవరం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని భక్తులకు ఈనెల 10న సత్యదేవుడి ఉత్తరద్వార దర్శనం కల్పించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఎప్పటిలాగానే ఒకే పర్యాయం మూలవరులను ఉత్తరద్వారంలో శ్రీ మహావిష్ణువు, లక్ష్మీదేవి అలంకారంలో భక్తులు దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్తరద్వార మార్గాన్ని వివిధ సుగంధభరిత పుష్పమాలికలతో అలంకరించనున్నారు. ఈఏడాది ఉత్తర ద్వార దర్శన సమయాన్ని ఉదయం 5గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పెంచినట్లు ఈవో సుబ్బారావు తెలిపారు.

విజయదుర్గా పీఠంలో పూజలు

రాయవరం, జనవరి6(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెదురుపాక విజయదుర్గ పీఠంలో 10న వైకుంఠ ఏకాదశి పూజలు నిర్వహించనున్నట్టు పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పీఠంలో ఉన్న వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక అలంకరణతో భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. పీఠాధిపతి గాడ్ ప్రసంగిస్తారని తెలిపారు.

'నన్నయ'లో ఫిబ్రవరి 5 నుంచి గిరిజన సాంస్కృతిక మహోత్సవం

దివాన్‌చెరువు, జనవరి 6: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 5, 6 తేదీల్లో జాతీయస్థాయి గిరిజన సాంస్కృతిక మహోత్సవం కార్యక్రమాలు జరుగుతాయని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వై.శ్రీనివాసరావు అన్నారు. టీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి గిరిజన సాంస్కృతిక మహోత్సవం బ్రోచర్‌ను వీసీ సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునేందుకు జాతీయస్థాయిలో గిరిజన సాంస్కృతిక మహోత్సవాన్ని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. ట్రైబుల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు కరంసి అక్కులప్పనాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, ప్రధాన కార్యదర్శి ముడవత్ విష్ణునాయక్, నిర్వాహకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ జి.సుధాకర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ పి.విజయనిర్మల, అసిస్టెంట్ ప్రొఫెసర్ వరహాలదొర, అధ్యాపకులు రంజిత్‌నాయక్, సేలం హనుమంతు, విశ్వవిద్యాలయ టీఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.


జాతీయ గిరిజన సాంస్కృతిక మహోత్సవం బ్రోచర్‌ను ఆవిష్కరించిన వీసీ శ్రీనివాసరావు

అమెరికాలో ఉంటున్నా.. పుట్టిన ఊరు గురుతే!

● మురమండలో ఆలయాభివృద్ధికి రూ.20 లక్షల విరాళం
● ఎన్ఆర్ఐ వెంకట్రావు దాతృత్వం

కడియం, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ఎక్కడున్నా.. ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టిన ఊరు.. కన్నతల్లిని మరువకూడదనేది మన పెద్దల మాట.. జిల్లాకు చెందిన ఒక ఎన్ఆర్ఐ అదే చేస్తున్నారు. పుట్టిన ఊరుకి తన వంతుగా సేవ చేస్తున్నారు. కడియం మండలం మురమండ గ్రామానికి చెందిన ముద్దుల వెంకట్రావు ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడ్డారు. తాను పుట్టిన ఊరుకి ఏదో ఒకటి చేయాలనేది ఆయన ఆశ. ఈ మేరకు సుమారు రూ.20 లక్షలుపైగా స్వీయ నిధులు ఇచ్చి గ్రామంలో సర్వకామదాంబ సోమేశ్వరస్వామి ఆలయంలో మండపం ఆధునీకరణ, గ్రానైట్, రంగులు, టైల్స్ వేయించాడు. అంతేకాకుండా పండితుల సలహా మేరకు సోమవారం దాత ముద్దుల వెంకట్రావు - సత్యదుర్గావాణి దంపతులు ముందుగా గణపతిపూజ, సర్వకామదాంబ సోమేశ్వరస్వామికి మహా త్రిపుర సుందరీ సమేత పంచ సహస్ర పార్థివలింగార్చన, అభిషేక హవన మహా రుద్ర కల్పం, శాంతి కల్యాణం చేశారు. ఈ పూజలో మట్టితో తయారు చేసిన 5 వేల శివలింగాలను ఉంచారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి శాంతి కల్యాణం, హోమంవైభవంగా జరిగాయి. అనంతరం ఆలయంవద్ద అన్నసమారాధన ఏర్పాటుచేశారు. పూజలో గ్రామస్తులతోపాటు భక్తులు పాల్గొన్నారు.


సోమేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎన్ఆర్ఐ వెంకట్రావు, సత్యదుర్గావాణి దంపతులు

రాచపల్లిలో డ్రోన్‌తో స్ప్రేయింగ్‌పై అవగాహన సదస్సు

● 22 జిల్లాల బృందం పరిశీలన

ప్రత్తిపాడు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): డ్రోన్ ద్వారా ప్రకృతి వ్యవసాయంలో భాగంగా జీవామృతం పంటలపై పిచికారీ చేయడంపై కాకినాడజిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లిలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. పంట పొలాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి సామర్లకోట వ్యవసాయ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న 22 జిల్లాల శిక్షణా బృందం విచ్చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి వైవీ గంగాధర్ మాట్లాడుతూ డ్రోన్ ద్వారా జీవామృతాలు పిచికారీ చేయడంవల్ల రైతు శ్రమ తగ్గడమే కాకుండా డబ్బులు, సమయం ఆదా అవుతుందన్నారు. ఈ సమావేశంలో స్టేట్ టిమేటిక్ లీడ్ జానకి, బుజ్జిబాబు, జిల్లా ఆర్డినేటర్ గణేష్, ఎంపీఎల్ఎంఎస్‌ఏలు, ప్రత్తిపాడు డివిజన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొని రైతులు పలు అంశాలు వివరించారు. వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్రస్థాయి ఎస్ఎంపీ షాప్ యజమానుల శిక్షణా కార్యక్రమంలో ఈ సదస్సు నిర్వహించారు.

బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేత

కలెక్టరేట్(కాకినాడ), జనవరి 6(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.5లక్షల చెక్కులను కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ సోమవారం అందజేశారు. ఈనెల 4వతేదీన రాజమండ్రిలో జరిగిన గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తుండగా రంగంపేటవద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాకినాడ రూరల్ గైగోలుపాడుకు చెందిన మణికంఠ, అశోక్‌నగర్‌కు చెందిన చరణ్‌ల కుటుంబ సభ్యులకు ఆయన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీ తరఫున ఈ చెక్కులను అందజేశామన్నారు. బాధిత కుటుంబాలను అన్నివిధాలుగా ఆదుకుంటా మన్నారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరూ మృతి చెందడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.


బాధితులకు చెక్కులు అందిస్తున్న కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్

జాతీయ విద్యావిధానం వద్దు

- కాకినాడ యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలో వ్యతిరేకించిన మేధావులు, విద్యావేత్తలు
- ఉపాధ్యాయుల హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ధ్వజం



సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎంపీ బేబీ, విద్యావేత్త బాల సుబ్రహ్మణ్యం



వేదికపై అతిథులకు జ్ఞాపికలు, మాట్లాడుతున్న ఏపీఎన్‌జీవో అధ్యక్షుడు శివారెడ్డి

కలెక్టరేట్ (కాకినాడ), జనవరి 6 (ఆంధ్రజ్యోతి): దేశంలో జాతీయ విద్యా విధానం 2020 విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తుందని యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల్లో మేధావులు, విద్యావేత్తలు వ్యతిరేకించారు. కాకినాడ పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహా సభల్లో రెండోరోజు సోమవారం జరిగిన విద్యా సదస్సుకు యూటీఎఫ్ అసోసియేట్ సురేష్‌కుమార్ అధ్యక్షత వహించారు. సదస్సులో ప్రముఖ విద్యావేత్త, మాజీ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 2020 వల్ల దేశంలో విద్యాభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఉపాధ్యాయుల హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి సీఎన్.భారతి మాట్లాడుతూ దేశంలో విద్య పూర్తిగా వ్యాపారం అయిపోందన్నారు. ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలన్నారు. ఉపాధ్యా యులు సామాజికం, ఆర్థికంగా ఉన్నతంగా ఉన్నప్పుడే మంచి బోధన జరుగుతుందన్నారు. ఏపీఎన్‌జీవో అధ్యక్ష, కార్యదర్శులు శివారెడ్డి, విద్యాసాగర్ మాట్లాడుతూ యూటీఎఫ్ ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతుందన్నారు. ఏపీఎన్‌జీవో నాయకుడు రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేఎస్ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల ప్రభుత్వ పాఠశాల విద్య ధ్వంసమైందని, అనేక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారిపోయాయన్నారు. ప్రభుత్వం తక్షణమే జీవో 117ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీలు కేఎస్ లక్ష్మణరావు, గోపిమూర్తి, ఇళ్ల వెంకటేశ్వరరావు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే.నగేష్, చక్రవర్తి, రాష్ట్రకార్యదర్శులు మోహన్‌రావు, కిషోర్, మనోహర్, లక్ష్మీరాజ్యం, జ్యోతిబసు పాల్గొన్నారు.

మహిళా సాహిత్య సదస్సు

యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల్లో సోమవారం ప్రత్యేకంగా మహిళా సాహిత్య సదస్సు జరిగింది. ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకుడు కుమార్‌రాజా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావ్లే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. మార్కెట్ ప్రభావం నుంచి నేటి తరం బాలలను రక్షించుకోవాలన్నారు. ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ అమ్మ, ఏడుతరాలు,స్పార్టకస్ వంటి నవలలను ఉపాధ్యాయునులు చదవాలన్నారు. తద్వారా ఉపాధ్యాయులతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు మాట్లాడుతూ చేతులు జోడించడం ద్వారా కాకుండా చేతులు బిగించడం ద్వారా అభివృద్ధి చెందు తామన్నారు. సాహిత్యం మనుషులను సంస్కరిస్తుం దన్నారు. సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ మాట్లాడుతూ సాహిత్యం మరో నవ సమాజాన్ని నిర్మిస్తుందన్నారు. అనంతరం అట్టాడ అప్పలనాయుడు రచించిన నక్షత్రబాట, కే.మోహన రచించిన చెమట చెక్కిన వాక్యం పుస్తకాలను ఎమ్మెల్సీ లక్ష్మణరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐ.ప్రసాద్‌రావు, చిలుకూరు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి నవ కోటేశ్వరరావులు వందన సమర్పన చేశారు.

ఎరుపెక్కిన కాకినాడ!

వేలాది మంది యూటీఎఫ్ ఉపాధ్యాయుల ర్యాలీ

యూటీఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం కాకినాడలో యూటీఎఫ్ ఉపాధ్యాయులు వేలాది మంది ర్యాలీ చేశారు. యూటీఎఫ్ జెండాలను పట్టుకుని ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందామని నినాదాలు చేశారు. ర్యాలీ కాకినాడ పీఆర్ డిగ్రీ కళాశాల నుంచి మెయిన్ రోడ్డు మీదుగా జగన్నాథపురం బ్రిడ్జి మీదుగా బాలాజీ చెరువు సెంటర్ వరకు సాగింది. యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రసాద్‌ల సారథ్యంలో ఈ ర్యాలీ విజయవంతంగా సాగింది. దీంతో కాకినాడ ఎరుపెక్కింది. దేశం నలు మూలల నుంచి వచ్చిన విద్యా వేత్తలు, మేధావులు, ఉపాధ్యాయులతో కిటకిటలాడింది. ప్రభుత్వం ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన డీఏలు, మెడికల్ లీవులు చెల్లించాలని నినాదాలు చేశారు. సరెండర్ లీవులు, పీఆర్సీ చెల్లించాలని డిమాండ్ చేశారు. 117 జీవోను రద్దు చేయాలని కోరారు. సీపీఎస్ రద్దు చేయాలని, ఓపీఎస్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందామని నినాదాలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. భారీజెండాలు, డప్పులు వాయి ద్యాలతో కాకినాడ నగరం మారుమోగింది. అలాగే ఉద్యమ గీతాలు ఆలపించారు.

ర్యాలీకి ముందు వేదికపై ఉత్సాహంగా ఉపాధ్యాయులు



ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు

గుడ్డు ధమాల్!

- పడిపోయిన గుడ్డు ధర
- హోల్‌సేల్‌లో రూ.6.30 నుంచి రూ.4.50కు తగ్గిపోయిన వైనం
- మార్కెట్‌లో రూ.6 నుంచి రూ.7వరకు విక్రయం
- ఆవేదనలో కోళ్ల పరిశ్రమల నిర్వాహకులు



మండపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): నిలకడలేని కోడి గుడ్డు ధరతో రైతులు డీలా పడుతున్నారు. ముఖ్యంగా గతేడాది నవంబరు, డిసెంబరులో గుడ్డు ధర ఆశాజనకంగా రూ.6.30పైసలకు చేరింది. ధర పెరిగిందన్న ఆనందం రైతుల్లో ఎంతోకాలం నిలవలేదు. కారణం గుడ్డు ధర అమాంతంగా పడిపోవడమే. ప్రస్తుతం గుడ్డు ధర మార్కెట్‌లో నూతన సవంత్సరం ప్రారంభంలోనే పడిపోయింది. ఇప్పుడు హోల్‌సేల్ ధర రూ.4.75కి పడిపోయింది. విడిగా గడ్డు ధర మార్కెట్‌లో రూ.6నుంచి రూ.7వరకు విక్రయిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే కోళ్ల పరిశ్రమ నిర్వాహణ భారంగా మారి మూతపడే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన ధర 5 నెలలపాటు నిలబడితే పరిశ్రమకు ఉపశమనం కలుగుతుందని నిర్వాహకులు చెబుతున్నారు. కోళ్ల మేతకు వినియోగించే ముడి సరుకు కొరత కూడా తీవ్రంగా ఉండడం తోపాటు వాటి ధర పెరగడంతో మోయలేని భారం పడుతుందని వాపోతున్నారు. ప్రస్తుతం శీతకాలంలో 3 నెలల పాటు గుడ్డు ధర నిలకడగా ఉంటుందని అనుకున్న కోళ్ల రైతులు ఆశలపై నూతన సవంత్సర ప్రారంభంలోనే నీళ్ల పడ్డాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 200వరకు కోళ్ల ఫారాలు ఉన్నాయి. వాటిలో 1.3కోట్ల మేర కోళ్లు ఉండగా వాటి నుంచి 1.10 కోట్లమేర గుడ్లు ఉత్పత్తవుతున్నాయి.

60శాతం గుడ్లు మేర పొరుగు రాష్ట్రాలకు ఎగుమతులు అవుతుండగా ఇక్కడ ప్రజలకు 40 శాతం మేర సరఫరా చేస్తున్నారు. నవంబరు నుంచి ఫిబ్రవరి వరకు గుడ్డు ధర నిలకడగా ఉంటే కోళ్ల రైతులు నష్టాల బారి నుంచి కొంతమేర గట్టెక్కేవారు. కానీ ఇప్పుడు గుడ్డు ధర నిలకడగా లేకపోవటం వల్ల నష్టాలు తప్పవని కోళ్ల పరిశ్రమల నిర్వాహకులు చెబుతున్నారు. ప్రస్తుత కోళ్లపరిశ్రమ పరిస్థితి దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈశాన్యరాష్ట్రాల్లో కోళ్ల పరిశ్రమలు పెరగడం కూడా ఇక్కడ రైతులపై ప్రభావం చూపిస్తుందని వారు చెబుతున్నారు.

ఏపీ పేపరుమిల్లు లాకౌట్...ఎత్తివేత

- వేతనం పెంచాలని కార్మికుల డిమాండ్
- గత ఐదు రోజులుగా సమ్మె
- సోమవారం లాకౌట్ ప్రకటన
- రోడ్డెక్కిన 2 వేల మంది కార్మికులు
- ఫ్యాక్టరీ ఎదుట ఉద్రిక్తత
- లాకౌట్ ఎత్తివేయాలని కార్మికసంఘాల డిమాండ్
- దిగివచ్చిన యాజమాన్యం
- లాకౌట్ ఎత్తివేత ప్రకటన



పేపరుమిల్లు గేటు ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్లును మూసి వేశారు. నూతన వేతన ఒప్పందం చేయాలని ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్లు కార్మికులు చేపట్టిన సమ్మెతో మిల్లు యాజమాన్యం లాకౌట్ ప్రకటించింది. మిల్లు కార్మికులు గత కొద్ది నెలలుగా నూతన వేతన ఒప్పందం కోసం నిరసనలు చేపట్టిన సంగతి విదితమే. ఇదిలా ఉండగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రెండు దపాలుగా యాజమాన్య ప్రతినిధులు, కార్మిక యూనియన్లతో ప్రజాప్రతినిధులు, కలెక్టర్ ప్రశాంతి సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో కార్మికుల డిమాండ్‌ను యాజమాన్యం అంగీకరించలేదు. మిల్లులో రెగ్యులర్ కార్మికులు సుమారు 800మంది, కాంట్రాక్టు కార్మికులు 2 వేల మంది పనిచేస్తున్నారు. నూతనంగా కార్మికుడికి రూ.10,500లు పెంచుతూ వేతన ఒప్పందం చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. మిల్లు యాజమాన్యం రూ.3500 పెంచుతామని తెలియజేసింది. దీనికి కార్మికులు నిరాకరించారు. మిల్లు రూ.1200 కోట్ల లాభాల్లో ఉండగా కార్మికుల వేతనాలు పెంచడంపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని కార్మిక సంఘాలు మండిపడ్డాయి. ఈ మేరకు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, బత్తుల బలరామకృష్ణ సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు అమరావతిలో పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శితో సమావేశం నిర్వహించి కార్మికులకు న్యాయం చేయాలని, అందుకు ఒక కమిటీని వేయాలని ఆదేశించడం జరిగింది. ఈ మేరకు మిల్లులో గత ఐదు రోజులుగా సమ్మెలో ఉన్న కార్మికులకు ఆదివారం ప్రజాప్రతినిధులు మద్దతు ప్రకటించి విషయాన్ని తెలిపారు. గత కొద్ది నెలలుగా చేస్తున్న ఆందోళన కార్మికులు విరమించాలని.. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పివెళ్లారు. అయినా కార్మికులు దిగిరాలేదు. దీంతో యాజమాన్య మొండి వైఖరి ప్రదర్శించింది. తెల్లారేసరికి అనుహ్యంగా పేపరుమిల్లు యాజమాన్యం మెయిన్ గేటుకు లాకౌట్ నోటీసులను అంటించి మిల్లును క్లోజ్ చేసింది. దీనిపై విస్మయం చెందిన కార్మికులు సోమవారం ఉదయం 6 గంటల నుంచే మిల్లు వద్ద ఆందోళనకు దిగారు. అగ్రిమెంట్ చేయమంటే దానిని చేయకుండా లాకౌట్ ప్రకటించిన యాజమాన్య వైఖరిని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి. కార్మికులంతా రోడ్డెక్కడంతో పేపరుమిల్లు -సీతం పేట రోడ్డు కార్మికులతో బ్లాక్ అయ్యింది. సంఘటనా స్థలానికి భారీగా పోలీసులు చేరుకున్నారు. కార్మికుల ఆందోళన కొనసాగుతుంది. పేపరు మిల్లు కార్మికులకు అండగా కార్మిక సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు నిలిచారు. కార్మికుల ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. కార్మికులకు రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్ళ శివరామసుబ్రహ్మణ్యం, సీఐటీయూ, ఏఐటీ యూసీ నేతలు అరుణ్, కె.రాంబాబు మద్దతు తెలిపారు.

"పేపరుమిల్లు యాజమాన్యం దిగిరాకపోతే సహించేదిలేదు. 2రోజుల్లో యాజమాన్యం నుంచి సానుకూల ప్రకటన రాకపోతే ఉద్య మాన్ని ఉధృతం చేస్తాం" అని రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా హెచ్చరించారు.

కూటమి ఎమ్మెల్యేల చొరవతో సమ్మె విరమించిన 9 యూనియన్లు

లాకౌట్ ఎత్తివేసేందుకు అంగీకరించిన పేపరుమిల్లు యాజమాన్యం


ఆంధ్రప్రదేశ్ పేపరుమిల్లు కార్మికులు వేతన ఒప్పందం కోసం చేపట్టిన సమ్మెను 9 యూనియన్లు విరమించుకున్నాయి. కూటమి ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణల చొరవతో సోమవారం రాత్రి పరిశ్రమల శాఖ అధికారులను తీసుకుని కార్మిక సంఘాలు, మిల్లు యాజమాన్య ప్రతినిధులతో సుమారు గంటపాటు చర్చించారు. దీంతో 9 యూనియన్లు సమ్మెను విరమించేందుకు అంగీకారం తెలిపాయి. వెంటనే మిల్లు యాజమాన్యం కూడా లాకౌట్‌ను ఎత్తివేసేందుకు అంగీకరించింది. దీంతో పేపరుమిల్లు కార్మికులు మంగళవారం ఉదయం నుంచి విధులకు హాజరుకాబోతున్నారు. అయితే మొత్తం 11 యూ నియన్లకు 9 యూనియన్లు సమ్మెను విరమించేందుకు అంగీకరించగా రెండు యూనియన్లు వ్యతిరేకించాయి. అయితే మిగిలిన ఆ రెండు యూనియన్ల వైఖరి మంగళవారం స్పష్టం కానుంది.

హెచ్‌ఎంపీవీ వైరస్ కట్టడికి ముందస్తు చర్యలు

కాకినాడ జీజీహెచ్‌లో ప్రత్యేక వార్డు

జీజీహెచ్ (కాకినాడ), జనవరి 6 (ఆంధ్రజ్యోతి): గతంలో కరోనా వైరస్‌తో కుదేలైన కుటుంబాలన్ని హమ్మయ్య అని పీడకల లాంటి జ్ఞాపకాల నుంచి తేరుకుంటున్న వేళలో మళ్లీ చైనాలోనే పుట్టి అక్కడి నుంచి వ్యాప్తి చెందుతున్న హ్యూమన్ మెటా న్యూమో వైరస్ (హెచ్‌ఎంపీవీ) తక్కువ ప్రమాదకరమైనదైనా వేగంగా వ్యాప్తి చెంది ఎక్కువ మందికి సోకే అవకాశం ఉన్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కాకినాడ జీజీహెచ్ (బోధనాసుపత్రి) లోని ఈఎన్‌టి విభాగంలో 22 పడకల సామర్థ్యం కలిగిన ప్రత్యేక వార్డును మంగళవారం ఏర్పాటు చేయనున్నట్టు ఆసుపత్రి సూపరిండెంట్ డా.ఎస్.లావణ్యకుమారి తెలిపారు. అయితే ఎప్పటికప్పుడు సబ్బుతో చేతులు కడుక్కోవడం, మాస్క్ ధరించడం, శానిటైజర్ వాడుతూ ముందస్తు స్వీయ పరిరక్షణ చర్యలు చేపడితే వైరస్ దరిచేరదని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఎంపీటీసీ మృతి



శ్రీరామమూర్తి (ఫైల్)

ముమ్మిడివరం/అయినవిల్లి జనవరి 6(ఆంధ్రజ్యోతి):మోటారుసైకిల్‌పై వెళ్తున్న ఎంపీటీసీ అదుపుతప్పి బోల్తా కొట్టిన సంఘటనలో మృతిచెందారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోన సీమ జిల్లా అయినవిల్లి మండలం క్రాప-శంకరాయగూడం ఎంపీటీసీ గుత్తుల శ్రీరామమూర్తి (68) సోమవారం ఇంటి నుంచి ముమ్మిడివరం వెళ్తుండగా మాగాం-అయినాపురం పంటకాల్వ గట్టు రోడ్డులో క్రాప చింతలపూడి సమీపంలో మోటారు సైకిల్ అదుపుతప్పి పక్కన ఉన్న చెట్టును ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. శ్రీరామమూర్తి భార్య సత్యవేణి గతంలో మృతిచెందగా ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. శ్రీరామమూర్తి గతంలో క్రాప-శంకరాయగూడెం సర్పంచ్‌గా పనిచేశారు. శ్రీరామమూర్తి మృతికి వివిధ పార్టీలకు చెందిన పలువురు సంతాపాన్ని వ్యక్తం చేశారు. శ్రీరామమూర్తి పార్థీవదేహానికి నాగవిజయలక్ష్మి, కుడుపూడి విద్యాసాగర్, మట్టపర్తి రామారావు, పెచ్చెట్టి రాంబాబు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వివాహితకు ఏపీఎస్పీ కానిస్టేబుల్ వేధింపులు

చర్యలు తీసుకోవాలంటూ పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా



సర్పవరంలో ధర్నా చేస్తున్న వివాహిత, బంధువులు

సర్పవరం జంక్షన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ఏపీఎస్పీ కానిస్టేబుల్ చనిబోయిన లోవరాజుపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం రాత్రి సర్పవరం పోలీస్‌స్టేషన్ వద్ద వివాహిత భర్త, బంధువులతో కలసి ధర్నా నిర్వహించారు. 3వ డివిజన్ గొడారిగుంటకు చెందిన యడాల సురేష్, దుర్గాశ్రావణి భార్యభర్తలు. సురేష్‌కు మావయ్య అయిన ఏపీఎస్పీ 3వ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న చనిబోయిన లోవరాజు పక్క పోర్షన్‌లో నివాసం ఉంటున్నాడు. భర్త ఇంటిలో లేని సమయంలో అసభ్యంగా చేతులు వేస్తూ డబ్బులిస్తా కోరిక తీర్చాలని వేధిస్తున్నాడని కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాత్రి సర్పవరం పోలీస్‌స్టేషన్ వద్ద దుర్గాశ్రావణి ధర్నా చేపట్టింది. ట్రాఫిక్ స్తంభించడంతో సర్పవరం సీఐ బి పెద్దిరాజు, ఎస్ఐ ఏసుబాబు ఆందోళనకారులకు నచ్చచెప్పారు. కానిస్టేబుల్ లోవరాజుపై విచారణ చేపడుతున్నామని, ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తామని హామీఇచ్చి ఆందోళన విరమింపజేశారు. తనపై వేధింపులకు పాల్పడుతున్న కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని డిసెంబరు 31 రాత్రి ఫిర్యాదు చేసినా పోలీసులు ఎందుకు పట్టించుకోలేదని దుర్గాశ్రావణి, భర్త సురేష్ ప్రశ్నించారు. కానిస్టేబుల్ కావడంతో లోవరాజుని వెనకేసుకు వస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. వివాహిత ఫిర్యాదు మేరకు జనవరి 3న రసీదు ఇవ్వడం జరిగిందని, సోమవారం కానిస్టేబుల్ లోవరాజుపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు సీఐ పెద్దిరాజు తెలిపారు. దర్యాప్తు పూర్తి చేసి ఆరోపణలు వాస్తవమని తేలితే చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

పెద్దాపురం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): పెద్దాపురం నుంచి వాలుతిమ్మాపురం వెళ్లే రహదారిలో లలిత రైస్ ఇండస్ట్రీస్ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. సామర్లకోట గణపతి నగరానికి చెందిన పెంకే అప్పారావు (65) బైక్‌పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ అదుపుతప్పి అతడిని ఢీకొనడంతో అప్పారావు అక్కడికక్కడే మృతిచెందాడు. అప్పారావు స్థానికంగా ఉన్న ఓ రైస్‌మిల్లులో పనిచేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ విషయంపై స్థానిక పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతదేహాన్ని తరలిస్తున్న దృశ్యం

రొయ్యల చెరువులో పడి వ్యక్తి మృతి

కరప, జనవరి 6(ఆంధ్రజ్యోతి): కరపమండలం సిరిపురంలోని రొయ్యల చెరువులో పడి ఒక వ్యక్తి మృతిచెందాడు. ఎస్ఐ తోట సునీత తెలిపిన సమాచారం మేరకు... కరపమండలం జి.బావారం గ్రామానికి చెందిన అయితఅప్పల ప్రభాకర ఆనందబాబు(59) సిరిపురంలో జనసేన నేత చిక్కాల దొరబాబుకు చెందిన రొయ్యల చెరువుల వద్ద పనిచేస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం అతడు రొయ్యలకు మేత వేస్తూ ప్రమాదవశాత్తు ఫైబర్ బోటు నుంచి చెరువులో పడి మునిగిపోయాడు. అది చూసి పక్క చెరువులో పనిచేస్తున్న బోడపాటి దుర్గాప్రసాద్, ఊబా బుల్లిరాజులు చెరువులో దిగి ఆనందబాబును బయటకు తీసేసరికి అప్పటికే మృతిచెందాడు. ఘటనా స్థలికి చేరుకున్న కరప పోలీసులు విచారణ చేపట్టారు. మృతుడి కుమారుడు సాగర్ ఇచ్చిన రిపోర్టు మేరకు కేసు నమోదు చేశారు.

మధ్యవర్తిత్వంతో త్వరితగతిన ప్రయోజనం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

రాజమహేంద్రవరంలో మధ్యవర్తిత్వ తర్ఫీదు కార్యక్రమం ప్రారంభం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మధ్యవర్తిత్వం ద్వారా సమయం వృథా కాదని, త్వరితగతిన ప్రయోజనం సమకూరుతుందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. రాజమహేంద్రవరంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో గంధం సునీత ఆధ్వర్యంలో 5 రోజుల పాటు జరిగే మధ్యవర్తిత్వ తర్ఫీదు కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. న్యాయమూర్తి సునీత మాట్లాడుతూ దీని వల్ల సామరస్యపూర్వకంగా కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ గాయత్రి దేవి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ప్రకాష్‌బాబు, ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలు, విశాఖపట్నం, విజయనగరం జిల్లాలకు చెందిన 24 మంది అదనపు జిల్లా న్యాయమూర్తులు, సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు ఉన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ ప్రభాకరరావు మృతి



ప్రభాకరరావు (ఫైల్)

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 6(ఆంధ్రజ్యోతి):రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ సీనియర్ జర్నలిస్ట్ జ్యోతుల ప్రభాకరరావు (62) సోమవారం మృతిచెందారు. లాలాచెరువులో నివాసం ఉంటున్న ఆయన ప్రస్తుతం ఒక ప్రధాన దినపత్రికలో సీనియర్ సబ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. తిలక్‌రోడ్డులోని వీఎల్‌పురం మలుపు వద్ద ఆదివారం సాయంత్రం ఒక యువకుడు ఆయన బైక్‌ను స్కూటీతో వేగంగా ఢీకొన్నాడు. దీంతో తలకు తీవ్రగాయాలపాలై ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన ఆయన కొద్దిసేపటికే కోమాలోకి వెళ్లిపోయారు. సోమవారం సాయత్రం పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య కుమార్తె, కుమారుడు ఉన్నారు. 4 దశాబ్దాల పాటు పాత్రికేయుడిగా పలు పత్రికల్లో సేవలందించారు. ఆయన మృతి పట్ల ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మండేల శ్రీరామ్మూర్తి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కుడుపూడి పార్థసారథి, పలువురు పాత్రికేయులు సంతాపం ప్రకటించారు. ప్రభాకరరావు మృతదేహాన్ని పోస్టుమార్టం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు

కాకినాడ క్రైం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): పోలీస్ కానిస్టేబుల్ నియామక ఎంపిక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ప్రాథమిక రాతపరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆరో రోజైన సోమవారం కూడా కొనసాగాయి. మొత్తం 351 మంది పురుష అభ్యర్థులు హాజరు కాగా తదుపరి పరీక్షకు 278 మంది అర్హత సాధించారు. పరీక్షలను ఎస్పీ విక్రాంత్‌పాటిల్ స్వయంగా పర్యవేక్షించారు.



లాంగ్ జంప్‌ను పర్యవేక్షిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

పీజీఆర్ఎస్‌కు ఆరు అర్జీలు

పెద్దాపురం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): పెద్దాపురంలోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు ఆరు అర్జీలు అందినట్లు ఆర్డీవో శ్రీరమణి తెలిపారు. క్షేత్రస్థాయిలో వీటిని పరిశీలించి పరిష్కరించనున్నట్టు ఆమె పేర్కొన్నారు.

అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

జేసీ రాహుల్‌మీనా



గొల్లప్రోలులో పనులను పరిశీలిస్తున్న జేసీ

గొల్లప్రోలు, జనవరి 6(ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలులో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌మీనా అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఈనెల 11వ తేదిన పిఠాపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో ఆయన సోమవారం గొల్లప్రోలులో పర్యటించారు. పట్టణంలో సూర్యుడు చెరువు అభివృద్ధి పనులు, వాకింగ్ ట్రాక్ నిర్మాణాన్ని పరిశీలించారు. రూ.28లక్షలతో గొల్లప్రోలు తహశీల్దారు భవనం పూర్తికి చేపడుతున్న పనులు, రూ.18లక్షలతో అసంపూర్తిగా ఉన్న అర్బన్‌హెల్త్ సెంటర్ భవనం నిర్మాణ పనులను పరిశీలించి పురోగతిపై ఆరా తీశారు. 2 రోజుల్లో పనులన్నింటిని పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. ఆయన వెంట గొల్లప్రోలు నగరపంచాయతీ కమిషనరు కనకారావు, తహశీల్దారు సత్యనారాయణ, ఎంపీడీవో కర్రి స్వప్న పాల్గొన్నారు.

బాలుడి వైద్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట మండలం పనసపాడు గ్రామానికి చెందిన బత్తుల లోహితేశ్వర్ అనే పన్నెం డేళ్ళ బాలుడి వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల నుంచి రూ.1,80,199ల విలువ గల చెక్‌ను మంజూరు చేయడంతో సదరు చెక్‌ను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప చేతుల మీదుగా సోమవారం అచ్చంపేట క్యాంపు కార్యాలయంలో బాలుడికి అందజేశారు. ముఖ్యమంత్రి సాయంతో సంపూర్ణ ఆరోగ్యవంతుడుగా ఉండి మంచి చదువులు చదువుకోవాలని ఆకాంక్షించారు. సనపపాడు సర్పంచ్ చీకట్ల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి కుడో పోటీలకు కరప విద్యార్థులు

కరప, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి కుడో మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ పోటీలకు కరప హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ద్రాక్షారామ మండలం హసన్‌బాద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కుడో పోటీల్లో ప్రతిభ కనబరిచిన కరప విద్యార్థులు పి.వీరప్రవీణకుమార్, డి.ఈశ్వర్‌దుర్గాప్రసాద్, జి.దుర్గాదిలీప్, పి.రవికిరణ్, ఎ.రోహిన్, యశ్వంత్ కృష్ణచైతన్య, టి.దుర్గాప్రసాద్, డి.డేవిడ్, వి.అభిరామ్‌లు రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్టు హెచ్ఎం ఎం.శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులను ఎస్ఎంసీ చైర్మన్ దేవు దుర్గారావు, పీడీ కె.శ్రీనివాసరావు, చంద్రశేఖర్, స్టాఫ్ సెక్రటరీ మారిశెట్టి రమేష్, బి.స్వర్ణరాణి అభినందించారు.



రాష్ట్ర స్థాయి కుడో మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఎంపికైన కరప విద్యార్థులు

జేఎన్టీయూకేలో రాత్రిళ్లూ అత్యవసర చికిత్స

వీసీ మురళీకృష్ణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న వీసీ మురళీకృష్ణ

జేఎన్టీయూకే, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): వర్సిటీలో వసతి గృహాల్లో ఉండే బాలికల సౌకర్యార్థం రాత్రి సమయంలోనూ అత్యవసర చికిత్స అందించేందుకు తగిన ఏర్పాట్లు చేశామని జేఎన్టీయూకే ఇన్‌చార్జి ఉపకులపతి కేవీఎస్‌జీ మురళీకృష్ణ తెలిపారు. యూసీఈకే నాగావళి బాలికల వసతి గృహం వద్ద ఏర్పాటుచేసిన ఆరోగ్యకేంద్రాన్ని సోమవారం సాయంత్రం వీసీ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాత్రి పూట 800 మంది బాలికలకు వైద్యసేవలందించేందుకు అపోలో షైన్ ఫౌండేషన్ సహకారంతో క్వాలిఫైడ్ నర్సును నియమించామన్నారు. విద్యార్థులకు త్వరలో గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. రెక్టార్ కేవీరమణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏవిద్యా సంస్థలోనూ ఇటువంటి వైద్య సదుపాయం లేదని, జేఎన్టీయూకేలో మాత్రమే మొదటిసారి కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.మోహన్‌రావు, అపోలో ప్రతినిధి రమణమూర్తి, వసతి గృహాల అధికారి బి.నరేష్, వార్డెన్లు షమీంభాను, సూర్యరమ, నర్సు సౌజన్య విద్యార్థినులుఉన్నారు.

ఈసీఈ గ్యాలరీ హాల్ ప్రారంభం

వర్సిటీలోని యూసీఈకే ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో నవీకరించిన ఈసీఈ గ్యాలరీ హాల్‌ను ఇన్‌చార్జి ఉపకులపతి కేవీఎస్‌జీ మురళీకృష్ణ సోమవారం ప్రారంభించారు. వీసీ మాట్లాడుతూ ఈ గ్యాలరీ హాల్ ఒక అద్భుతమైన కళావేదికని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే నాలుగేళ్ల తరువాత ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో నిలుస్తారన్నారు. అనంతరం రెక్టార్ కేవీ రమణ మాట్లాడుతూ ఇక్కడ చదువుకున్నవారెందరో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రవీంద్రనాథ్, సీఈ శ్రీనివాసులు డైరెక్టర్లు ఎన్.బాలాజీ, ఏఎం ప్రసాద్, పద్మప్రియ, మాజీ వీసీలు శ్రీనివాసకుమార్,పద్మరాజు, ఈసీఈ విభాగాధిపతి బి.లీలాకుమారి పాల్గొన్నారు.

పెండింగ్ లోన్‌ల విడుదలకు విన్నపం

ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివారెడ్డి, విద్యాసాగర్



కాకినాడలో శివారెడ్డి, విద్యాసాగర్‌లను సత్కరించిన దృశ్యం

కాకినాడ సిటీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ లోన్‌లు, సరెండర్ లీవ్‌ల విడుదల కోసం సీఎంకు విన్నవించడం జరిగిందని, త్వరలోనే ఈ ప్రక్రియ కార్యరూపం దాల్చనుందని ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేవీశివారెడ్డి, ఆలపర్తి విద్యాసాగర్ పేర్కొన్నారు. స్థానిక ఎన్జీజీవో హోంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాకినాడ టౌన్ యూనిట్ కార్యాలయాన్ని సోమవారం వారు ప్రారంభించి మాట్లాడుతూ జిల్లాలోని 21 యూనిట్ల అధ్యక్ష కార్యదర్శిలకు, వివిధ శాఖా సంఘాల నాయకులకు తదుపరి కార్యాచరణ నిమిత్తం దిశ నిర్దేశం చేశారు. పీఆర్‌సీ చైర్మన్‌ను త్వరితగతిన నియమించాలని సీఎంను కోరడం జరిగిందని వెల్లడించారు. అనంతరం ఎన్జీజీవోస్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా జేఏసీ అధ్యక్షుడు గుద్దటి రామ్మోహనరావు చేతులమీదుగా శివారెడ్డి, విద్యాసాగర్‌లను సత్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, పూర్వపు జిల్లా అధ్యక్షులు ఆచంట రామారాయుడు, బూరిగ ఆశీర్వాదం, జిల్లా సహాధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తిబాబు, సరెళ్ల చంద్రరావు, కుడిపూడి ప్రసాద్ పాల్గొన్నారు.

‘సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.15కోట్లు మంజూరు’

పిఠాపురం రూరల్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా పిఠాపురం నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణానికి 2విడతలుగా రూ.15కోట్లు మంజూరయ్యాయని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. పిఠాపురం మండలం విరవలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన సోమవారం పరిశీలించారు. వర్మ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సీసీ రోడ్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రూ.4,500కోట్లు వెచ్చించడం జరిగిందనన్నారు. అన్ని గ్రామాల్లో రహదారుల నిర్మాణ పనులు జరుగుతుండటంతో ప్రజలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. టీడీపీ మండలాధ్యక్షుడు సకుమళ్ల గంగాధర్, సకుమళ్ల నాగబాబు, నడిగట్ల అన్నవరం తదితరులున్నారు.

కాకినాడ నుంచి సామర్లకోట బస్సుల రూటు మార్పు

కార్పొరేషన్ (కాకినాడ), జనవరి 6(ఆంధ్రజ్యోతి): కాకినాడ ఆర్అండ్‌బి డిపార్టుమెంట్ వారి ఆదేశాల మేరకు ఈనెల 6వతేదీ నుంచి 11 వరకు కాకినాడ నుంచి సామర్లకోట రోడ్డు మరమ్మతులు నిమిత్తం ఉదయం 8 నుంచి సాయంత్రం 5గంటల వరకు రాకపోకలకు అనుమతిలేని కారణంగా ఆ సమయంలో బస్సులు క్రింది తెలిపిన విధంగా రూటు మార్పుచేసినట్లు జిల్లా ప్రజా రవాణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. సామర్లకోట నుంచి కాకినాడ వచ్చేప్పుడు, కాకినాడ నుంచి సామర్లకోట వెళ్లేప్పుడు ముత్యాలమ్మగుడి ఏడీబీ రోడ్డు, కొప్పవరం జంక్షన్, పనసపాడు, సర్పవరం, సర్పవరం జంక్షన్ మీదుగా కాకినాడ బస్టాండ్‌కు వస్తుందన్నారు. కాకినాడ రాజమండ్రి నాన్‌స్టాప్‌లు జీజీహెచ్ కౌంటర్ వద్దకు వెళ్లకుండా బస్టాండ్ నుంచి సర్పవరం జంక్షన్, సర్పవరం గ్రామం, పనసపాడు, కొప్పవరం జంక్షన్ మీదుగా ఏడీబీ రోడ్డు మీదుగా రాజమండ్రి వెళ్తుందన్నారు. రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాక యధావిధిగా బస్సులు పాత రూట్‌లో తిరుగుతాయన్నారు.

డయల్ యువర్ కమిషనర్

కార్పొరేషన్(కాకినాడ), జనవరి 6(ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30గంటల నుంచి 10.30 గంటల నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి వివిధ సమస్యలపై 25మంది ఫోన్ చేశారు. అనంతరం నిర్వహించి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన పలు సమస్యలపై 40 అర్జీలు అందాయి. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు.

‘ఉపాధి పనుల్లో అవినీతి’



దుర్గాడలో ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

గొల్లప్రోలు రూరల్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా గొల్లప్రోలు మండలం దుర్గాడలో చేపట్టిన పనుల్లో అవినీతి జరిగిందని, చనిపోయిన వారి పేరున మస్తర్లు వేసి నిధులు స్వాహా చేశారని గ్రామస్తులు ఆరోపించారు. గొల్లప్రోలు మండలం దుర్గాడలో ఉపాధి పథకం సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహించారు. ఎస్.సత్యనారాయణ అనే వ్యక్తి 2016లో చనిపోగా 2024 వరకూ అతడికి ఉపాధి కూలీ సొమ్ములు పడుతూనే ఉన్నాయని వారు తెలిపారు. పనులకు వెళ్లని వారికి మస్తర్లు వేసి సొమ్ములు పక్కదారి పట్టించారని, దీనిపై చర్యలు తీసుకోవాలని సోషల్ ఆడిట్ సిబ్బంది, ఏపీవో కొండలరావుకు ఫిర్యాదు చేశారు.

పుట్టింటికి మరిడమ్మ గరగలు



గరగలను సాగనంపుతున్న దృశ్యం

పెద్దాపురం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మరిడమ్మ అమ్మవారి తొలి గరగలు ఆచార సంప్రదాయం ప్రకారం అమ్మవారి పుట్టిల్లు సామర్లకోటకు సోమవారం తీసుకువెళ్లారు. దేవస్థానం వేదపండితుల నిర్ణయించిన ముహూర్తం మేరకు గరగలను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గరగలను సాగనంపారు. అక్కడ పానుపు వేసి ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం మళ్లీ ఆలయానికి గరగలను తీసుకువచ్చినట్లు దేవస్థానం సహాయ కమిషనర్ విజయలక్ష్మీ తెలిపారు.

డీవైఈవో కార్యాలయంలో కంప్యూటర్లు చోరీ

పిఠాపురం, జనవరి 6(ఆంధ్రజ్యోతి): డీవైఈవో కార్యాలయంలో కంప్యూటర్లు చోరీకి గురయ్యాయి. పిఠాపురం పట్టణంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పెద్దాపురం డివిజన్ డీవైఈవో(జిల్లా ఉప విద్యాశాఖాధికారి) కార్యాలయం ఉంది. శనివారం సాయంత్రం కార్యాలయ ఉద్యోగులు విధులు ముగించుకుని తాళాలు వేసి వెళ్లిపోయారు. సోమవారం తిరిగి విధుల్లోకి రాగా 2కంప్యూటర్లు చోరీకి గురైనట్టు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగులకొట్టి లోపలికి ప్రవేశించినట్టు చెబుతున్నారు. దీని పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పిఠాపురం పట్టణ ఎస్ఐ మణికుమార్, క్లూస్ టీమ్ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు.

రెవెన్యూ సదస్సుకు దరఖాస్తుల వెల్లువ



పిఠాపురంలో రెవెన్యూ సదస్సు

పిఠాపురం, జనవరి 6(ఆంధ్రజ్యోతి): పిఠాపురం పట్టణంలోని రథాలపేట సెంటర్‌లో గల అంబేడ్కర్ భవన్‌లో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూముల విస్తీర్ణాల్లో తేడాలు, సర్వే నెంబర్లు తప్పుగా నమోదు కావడం, ఉమ్మడి ఎల్‌పీఎంల విభజన, పట్టాదారు పాసుపుస్తకాలు జారీ తదితర అంశాలపై 105 దరఖాస్తులు అందాయి. కార్యక్రమంలో తహశీల్దారు వీవీ గోపాలకృష్ణ, ఆర్ఐ వెంకటేష్, సర్వేయర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శృంగారవల్లభ స్వామికి లక్ష తులసి పూజ



పెద్దాపురం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): తిరుపతి గ్రామంలో వేంచేసి ఉన్న శృంగారవల్లభస్వామి ఆలయంలో స్వామి వారికి లక్షతులసి పూజ, కల్యాణ యజ్ఞ మహోత్సవం వైభవంగా సోమవారం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ స్వామివారికి పలు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారు ప్రత్యేక అంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ప్రసాదం వితరణ చేశారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో వడ్డి శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు, గోపాలాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

తునిరూరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): తుని వాకర్స్ హెల్త్‌క్లబ్ అధ్యక్షుడు వాకర్ డీఎస్ మూర్తి తల్లి వెంకట రమణమ్మ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఫీడర్ రోడ్‌లో పేద వృద్ధులకు దుప్పట్లు, భోజనం పంపిణీ చేశారు. చలికాలంలో దుప్పట్లు పంపిణీ వృద్ధులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పాస్ట్ గవర్నర్ చదరం శివాజీ అన్నారు.

భూ రీసర్వే అవగాహనపై బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

తాళ్లరేవు, జనవరి6(ఆంధ్రజ్యోతి): పటవల గ్రామపంచాయతీ పరిధిలోని శివారు గ్రామాల్లో భూముల రీసర్వేపై రైతులు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు తహశీల్దార్ పి.త్రినాథరావు ఆధ్వర్యంలో సోమవారం రెవెన్యూ అధికారులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించారు. కొత్తూరు మహాలక్ష్మి గుడి నుంచి రాఘవేంద్రపురం, రామన్నపాలెం, పటవల గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. కొలతలు తక్కువ ఉన్నా, రికార్డులు సక్రమంగా లేకపోయినా, భూమి కనిపించకపోయినా రీసర్వే అధికారులకు రైతులు ఫిర్యాదు చేయాలన్నారు. ఎంపీపీ రాయుడు సునీత, రాయుడు గంగాధర్, డీటీలు ఎం.సూరిబాబు, వీరబాబు, సర్వేరు మహ్మదీష పీఉల్లా, ఆర్ఐ రామకృష్ణ, గ్రామరెవెన్యూ అధికార్లు, వీఆర్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం



రీసర్వే అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దాపురం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న భూ రీసర్వేతో గ్రామాల్లో ఎన్నో ఏళ్లగా పరిష్కారం కాని భూసమస్యలు పరిష్కరించబడతాయని తహశీల్దార్ సీహెచ్ వెంకటలక్ష్మీ తెలిపారు. మండలంలోని కట్టమూరు గ్రామంలో రీసర్వేపై నిర్వహించిన అవగాహన ర్యాలీ కార్యక్రమంలో ఆమె సోమవారం పాల్గొన్నారు. రైతులు భూసర్వే కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా భూములరీసర్వే ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ పి.సామోర్, వీఆర్వోలు నండూరి ప్రసాదరావు, ఏవీవీ లక్ష్మీ, కూటమి నేతలు మేడిది శ్రీనివాస్, అడపా గంగాధర్, కొంగర వెంట్రావు పాల్గొన్నారు.

చెందుర్తిలో సంక్రాంతి సంబరాలు



చెందుర్తిలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రామకృష్ణ

గొల్లప్రోలు రూరల్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): చెందుర్తిలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు. జూద క్రీడలు వద్దు-సంప్రదాయ క్రీడలు ముద్దు అనే నినాదంతో వాలీబాల్, వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు పిఠాపురం సీఐ శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్ఐ రామకృష్ణలు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను కుటుంబసభ్యులతో ఆనందంగా గడపాలన్నారు.జూదాలు, కోడిపందాలు, గుండాట ఆడితే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి జ్యోతిష్యరత్న అవార్డు



గొల్లప్రోలు, జనవరి 6(ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు అనిశెట్టి రవీంద్ర సత్యప్రసాద్(రవి)కి జ్యోతిష్యరత్న అవార్డు లభించింది. హైదరాబాదుకి చెందిన విశ్వజ్యోతి విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 14వ ఆస్ట్రాలజీ సదస్సులో ఐసీఏఎస్ చైర్మన్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, గ్రంథ రచయిత పుచ్చా శ్రీనివాసరావు, పాలపర్తి శ్రీకాంత్‌శర్మలు రవికి అవార్డును అందజేసి సత్కరించారు. ఉద్యోగ విరమణ అనంతరం 2018 సెప్టెంబరు నుంచి అపర్ణా జ్యోతిష్యాలయం ద్వారా ఉమ్మడి తూర్పుగోదావరి, విశాఖ జిల్లాల్లో ఉచితంగా వాస్తు, జ్యోతిష్య సేవలందిస్తున్నారు. సేవలకు గుర్తింపుగా అవార్డు లభించిందని రవి తెలిపారు.

ఐస్ లోడు లారీ బోల్తా

నలుగురికి గాయాలు

తాళ్లరేవు, జనవరి 6(ఆంధ్రజ్యోతి): సుంకరపాలెం బైపాస్ సెంటర్‌లో ఐస్ లోడుతో లారీ బోల్తా పడింది. లారీలో ఉన్న నలుగురికి గాయాలయ్యాయి. తాళ్లరేవు నుంచి ఐస్ లోడు లారీ రొయ్యలు ఎగుమతి చేసుకునేందుకు అమలాపురం వెళ్తుంది. సుంకరపాలెం బైపాస్ సెంటర్ వద్ద లారీ అదుపుతప్పి బోల్తా కొట్టింది. లారీలో ఉన్న నలుగురు గాయపడ్డారు. వార్ని ఆసుపత్రికి తరలించారు. కోరింగ ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాల్లో భూసమస్యలకు రీసర్వేతో చెక్

తహశీల్దార్ చంద్రశేఖరరెడ్డి

సామర్లకోట, జనవరి 6(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నెలకొన్న భూసమస్యలకు ప్రభుత్వం నిర్దేశించిన రీసర్వేతో శాశ్వత పరిష్కారం దొరుకుతుందని తహశీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. వేట్లపాలెంలో రెవెన్యూ ఆధ్వర్యంలో సోమవారం రీసర్వే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ట్రైనీ ఐఏఎస్ అధికారిణి హెచ్ఎస్. భావన, తహశీల్దార్ చంద్రశేఖరరెడ్డి, డీటీ వై. శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో అవగాహన సదస్సు సర్పంచ్ చిల్లి వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ గోలి శ్రీరామ్‌చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలు, పరిష్కార మార్గాలు, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రీసర్వే ప్రక్రియ వంటి అంశాలపై తహశీల్దార్ వివరించారు. రీసర్వేలో ప్రభుత్వ లక్ష్యాలను ట్రైనీ ఐఏఎస్ అధికారిణి భావన వివరించారు. కార్యాలయ సూపరింటెండెంట్ పద్మజ, జనసేన నాయకులు పాలచర్ల సతీష్, వీఆర్వోలు కెవీవీ శ్రీను, మామిడాల కామరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిలో స్ట్రైడ్స్ 2025 నిర్వహణ

గండేపల్లి, జనవరి 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నికల్ ఫెస్ట్ స్ట్రైడ్స్ 2025ను ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని ఈనెల 11న సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తామని కళాశాల చైర్మన్ డాక్టర్ పి.కృష్ణారావు తెలిపారు. 8న సివిల్ విభాగం ఎలెవెర్ 2025, ఈసీఈ విభాగం ఇజైన్ 2025, సీఏఐ విభాగం ఇ బిగ్నా 2025, 9న ఈఈఈ విభాగం ఎక్స్‌ల్ట్ 2025, సీఎస్ఎం విభాగం ఇ ఆర్టిఫ్యాక్ట్ 2025, ఐటీ విభాగం ఎప్రోజైన్ 2025, 10న మెకానికల్ విభాగం ఎరుడైట్ 2025, సీఎస్ఈ విభాగం ఎప్రోజైన్ 2025, సీఎస్‌డి విభాగం ఇ డాటమ్ 2025, 11న భోగి, సంక్రాంతి నిర్వహిస్తామన్నారు.

చలికాలంలో గుండె సమస్యలపై జాగ్రత్త వహించాలి

మెడికవర్ వైద్యనిపుణుడు శ్రీనివాస్



సదస్సులో మాట్లాడుతున్న వైద్యనిపుణులు

సామర్లకోట, జనవరి 6(ఆంధ్రజ్యోతి): చలి కాలంలో గుండె సంబంధిత సమస్యలు పెరిగే అవకాశం ఉన్నందున, చలి కాలంలో గుండె ఆరోగ్యం కాపాడుకునేందుకు జాగ్రత్తలు ఎంతో అవసరమని ప్రముఖ అంతర్జాతీయ గుండె వైద్య నిపుణులు డాక్టర్ మాత శ్రీనివాస్ పేర్కొన్నారు. సామర్లకోట ఏడీబీ రోడ్డులో ఉన్న మెడికవర్ ఆసుపత్రి ఆవరణలో సోమవారం గుండె ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు సెంటర్ హెడ్ శుభాకరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, చలి కాలంలో రెగ్యులర్ చెకప్ చేయించుకోవడం ద్వారా గుండె సంబంధిత సమస్యలను నివారించుకోవచ్చన్నారు. మరో ప్రముఖ అంతర్జాతీయ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రణవ్ పల్లెంపాటి మాట్లాడుతూ చలి కారణంగా శరీర ఉష్ణోగ్రత తగ్గిపోవడం, రక్త నాళాలపై ఒత్తిడి భారం ఎక్కువవుతోందన్నారు. చల్లని వాతావరణం రక్త నాళాలను సంకోచింపచేస్తుందని, ఇది రక్తపోటు పెరుగుదలకు దారి తీస్తుందన్నారు. చలి కాలంలో చాలామంది బయటకు వెళ్లడాన్ని తగ్గించి వ్యాయామాన్ని నిర్లక్ష్యం చేస్తారన్నారు. ఇది గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. డాక్టర్ కూరాకులు నరేష్ గుండె సంబంధిత సమస్యలపై సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో సెంటర్ హెడ్ శుభాకరరావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ రామ్ పాల్గొన్నారు.

సౌండ్ సిస్టమ్ సంఘం న్యాయ సలహాదారుగా రోజారాణి



రోజారాణికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సభ్యులు

కాకినాడ సిటీ, జనవరి 6(ఆంధ్రజ్యోతి): నూతనంగా ఆవిర్భవించిన కాకినాడ జిల్లా సౌండ్ సిస్టమ్ ఓనర్స్, హెల్పర్స్ సంక్షేమ సంఘం న్యాయ సలహాదారుగా సీనియర్ న్యాయవాది ఎన్.రోజారాణి నియమితులయ్యారు. సోమవారం కాకినాడలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణంలో ఆమెను సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సంఘ గౌరవ అధ్యక్షుడిగా వి.శ్రీనివాసారావును నియమించారు. రిజిస్ట్రార్ కార్యాలయంలో సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయించారు. జిల్లాలోని 21మండలాల సంఘాలను కలుపుకుని జిల్లా సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయించామని జిల్లా ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నడికట్ల లోవరాజు, కార్యదర్శి కుక్కల గణిరాజు, కోశాధికారి డింగ్ రాజు, ఉపాధ్యక్షులు పెంకే మారయ్య, మేడిశెట్టి నాగేశ్వరరావు, సభ్యులు స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు పోలీసుల చేయూత



పిల్లలకు ఉపకరణాలు అందిస్తున్న సీఐ అప్పలనాయుడు

కాకినాడక్రైం, జనవరి 6(అంధ్రజ్యోతి): తల్లిని కోల్పోయి అనాధలైన పిల్లలను కాకినాడ టూటౌన్ పోలీసులు చేయూత అందించారు. స్థానిక రామకృష్ణారావుపేటకు చెందిన మీనాకుమారి గత నెలలో హత్యకు గురైన విషయం తెలిసిందే. దీంతో ఆమె పిల్లలిద్దరూ అనాధలయ్యారు. ఆ పిల్లల విషయంపై టూటౌన్ సీఐ మజ్జి అప్పలనాయుడు దృష్టి సారించారు. వారికి అవసరమైన ఉపకరణాలను అందించారు. ఈవిషయాన్ని కలెక్టర్ షాన్‌మోహన్ దృష్టికి తీసుకుని వెళ్లారు. పిల్లలు బాధ్యతలకు ఐసీడీఎస్ అధికారులకు కలెక్టర్ అప్పగించారని సీఐ తెలిపారు. పిల్లలను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏదైనా ప్రభుత్వ వసతి గృహం లేదా ఎవరైనా దత్తత తీసుకుంటే పిల్లలను అప్పగించే విధానాలను చేపడతామని సీఐ తెలిపారు.

నైపుణ్యం మెరుగుపరుచుకుని ఉద్యోగాలు సాధించాలి

తాళ్లరేవు, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ఫార్మసీ విద్యార్థులు నైపుణ్యం మెరుగుపరుచుకుని ఉద్యోగ అవకాశాలను చేజిక్కించుకోవాలని ఏపీ స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ డాక్టర్ ఎం.విలియమ్ కేరీ అన్నారు. సోమవారం కోరింగ కాలేజీ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో పీఎంకేవీవై స్కిల్‌డెవలప్‌మెంట్ కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల చైర్మన్ దున్నా జనార్ధరావు మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు విద్యతో పాటు ఫార్మసీ కంపెనీలపై శిక్షణ ఇప్పించి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ కనకరాజు, ప్రిన్సిపాల్ సువర్ణజ్యోతి, డైరెక్టర్ చిట్టూరి కలికిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం

జగ్గంపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): జగ్గంపేట మండలం సర్వసభ్య సమావేశాన్ని సోమవారం మండల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఎంపీపీ అత్తులూరి నాగబాబుతో పాటు మండల అధికారి చంద్రశేఖర్, మండల, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు. 2025-26లో మండల స్థాయిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి అంచనాలు వేయడంతోపాటు జిల్లా స్థాయి నుంచి స్థానిక ఎమ్మెల్యే చొరవతో ఉపాధి హామీ, తాగునీరు, జిల్లా పరిషత్ రోడ్లు, పైపులైన్లు తదితర అంశాలపై సమస్యల పరిష్కారానికి చర్చ జరిగింది.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

అర్జీలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలి

● ఐటీడీఏ పీవో కట్టా వెంకటాచలం


అర్జీలు స్వీకరిస్తున్న ఐటీడీఏ పీవో

రంపచోడవర, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఆయన సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈసదర్భంగా పీవో మాట్లాడుతూ ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ట్రైకార్ రుణాలు మంజూరు చేయాలని, రోడ్లు ఏర్పాటు, భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరక్టర్ విజయశాంతి, డీఈవో మల్లేశ్వరరావు, ఏరియా ఆసుపత్రి ఆర్ఎం వెంకట ఇందిర, ఏడీఎంహెచ్వో జి.శిరీష, ఈఈలు ఐ.శ్రీనివాసరావు, సుబ్బయ్య, గాబ్రియేల్, రవికుమార్, డీఎల్డీవో కోటేశ్వరరావు, తహ సీల్దారు రామకృష్ణ, ఎంపీడీవో ఎస్.శ్రీనివాస్‌దొర, సీడీపీవో సంధ్యారాణి పాల్గొన్నారు.

ఉపాధి హామీ డైరీ ఆవిష్కరణ

ఉపాధి హామీ పథకం నూతన డైరీని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం, సబ్‌కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ జి.శ్రీనివాసరావు, పీఏవో ఎల్.రాంబాబు, ఏపీవోలు సురేష్‌కుమార్, సత్యనారాయణ, సాయిబాబా, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులను ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దాలి

● చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వభరత్


అంగన్వాడీ కేంద్రంను పరిశీలిస్తున్న చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వభరత్

చింతూరు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ సెంటర్లలో ఫీడింగ్ తీసుకుంటున్న చిన్నారులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వభరత్ పేర్కొన్నారు. సోమవారం వేగితోట అంగన్వాడీ సెంటర్‌ని సందర్శించిన పీవో సెంటర్ పనితీరుని పరిశీలించారు. పీవో పలు సూచనలిచ్చారు. క్రమం తప్పకుండా చిన్నారుల ఎదుగు దలను పరిశీలిస్తూ అవసరమయ్యే చర్యలు చేపట్టాలన్నారు. తదుపరి పీవో చిన్నారుల ఆటపాటలను వీక్షించారు. అంగన్వాడీ భవనం మరమ్మతులకు గురైన స్థితిని పరిశీలించిన పీవో మరమ్మతులు చేపట్టాల్సిందిగా ఆదే శించారు.

ఏటీపీ క్యాలెండర్ ఆవిష్కరణ

చింతూరు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ఏటీపీ (ఆదివాసీ టీచర్సు అసోసియేషన్) క్యాలెండర్‌ని సోమవారం ఎంఈవోలు వీవీ లక్ష్మినారాయణ, జి.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన ఏటీపీ గౌరవఅధ్యక్షుడు శ్యామల సుబ్బయ్య మాట్లాడారు. ఆదివాసీ ప్రాంతంలో ఉద్యోగాలన్నీ ఆదివాసీలకే కేటాయించాల న్నారు. కార్యక్రమంలో సంఘ మండల అధ్యక్షుడు పూ నెం బాబూరావు, సంఘ నాయకులు ఫకీర్‌దొర, రవికుమార్, రామకృష్ణ, రవి, శ్రీను, శివాజీ, మధుబాబు, కన్నమ్మ, లక్ష్మి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణలో మాలలకు అన్యాయం'

రంపచోడవరం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజాన్ మిశ్రా కమిషన్ మాదిగ వాడల్లోనే పర్యటించి మాలల వాడల్లో పర్యటించకుండా కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని మాల మహాసభ జాతీయ అధ్యక్షుడు మల్లెల వెంకటరావు అన్నారు. సోమవారం మాల ఉద్యో గుల సంఘం నాయకుడు మాదే రామచంద్రరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెల వెంకటరావు మాట్లాడుతూ కమిషన్ ప్రభుత్వం తో కుమ్మక్కై మాలలకు అన్యాయం చేసేలా పర్యటనలు ఉన్నాయన్నారు. మాలల జనాభాను తక్కువచేసి చూపించేందుకు హిందూ మాలలుగా ఉన్న వారిని క్రిష్టియన్ మాలలుగా తప్పుడు తడకలతో కూడిన సోషల్ ఆడిట్‌పై ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు లేవన్నారు. మాలలకు అన్యాయం చేసేలా కమిషన్ వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రంజాన్ మిశ్రా కమిషన్‌పై సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు. మాలలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా మార్చి 23న గుంటూరులో జరిగే మాలల ధర్మ యుద్ధం మహాసభకు ఏజెన్సీ ప్రాంతంలోని మాలలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చప్పిడి వెంగళరావు, అంబేడ్కర్ ఆశయ సమాజ్ జాతీయ అధ్యక్షుడు దండేల కృష్ణ, మాల మహాసభ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అధికారులు మండల సమస్యలపై దృష్టిపెట్టాలి

వీఆర్‌పురం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అధికారులు మండల సమస్యలపై దృష్టి సారించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, ఎంపీపీ కారం లక్ష్మి అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల రేఖపల్లిలో జరిగిన రెవెన్యూ గ్రామ సభకు ఎంపీపీకి సమాచారం ఇవ్వలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులు ఆయా శాఖలకు సంబంధించినవివరాలను తెలిపారు. అన్నవరం బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని అధికారులకు తెలిపారు. ప్రతి ఏడాది గోదావరి వరదల కారణంగా పాడైపోయిన రహదారుల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారుల దృష్టికి తీసుక వెళ్లినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే రహదా రులు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని వారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శశిభూషన్‌రావు, తహశీల్దార్ సరస్వతి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీడిమామిడి మొక్కలకు ఎరువులు పంపిణీ

దేవీపట్నం, జనవరి 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందుకూరుపేట వెలుగు కార్యాలయంలో సోమవారం టీడీపీ మండలాధ్యక్షుడు మరిచెట్ల వెంకటేశ్వరరావు, ఎంపీడీవో డీఎస్ రత్నకుమారి, ఎంపీటీసీ తుర్రం జగదీష్‌దొర, ఏపీవో జి.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జీడిమామిడి రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. మండలంలో సుమారు 295 మంది లబ్దిదారులకు మూడు రకాల ఎరువులైన 19,19,19 నైట్రోజన్ ఎరువు, ఎఫ్ ఫోర్ ఎరువు, వేప నూనె అందించారు.

కార్యక్రమంలో జనసేన మండలాధ్యక్షుడు చారపు వెంకటరాయుడు, కర్రి మహేష్‌నాయుడు, ఐటీడీఏ ఎంపీఈవో శోభన్‌బాబు, సబ్ అసిస్టెంట్ బి.అప్పలస్వామి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

డీలర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

రంపచోడవరం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : రంపచోడవరం డివిజన్ పరిధిలోని చౌకధరల దుకాణాల్లో ఖాళీగా ఉన్న డీలర్ పోస్టులు శాశ్వత ప్రాతిపదికన భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తునట్టు సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ తెలిపారు. అడ్డతీగల-2, దేవీపట్నం-5, గంగవరం-4, మారేడుమిల్లి-7, రాజవొమ్మంగి-9, రంపచోడవరం-5, వై.రామవరం-2 పోస్టులుగలవని, అభ్యర్థులు వయస్సు 40 సంవత్సరాల లోపు ఉండి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొంది ఉం డాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు సంబంధిత తహసీల్దారు కార్యాలయం, సబ్‌కలెక్టర్ కార్యాలయంలోగాని ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తులు అందజేయాలన్నారు. రాత పరీక్ష ఈనెల 24న, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారని తెలిపారు.

తాగునీటి వసతి సమస్య పరిష్కరించాలి

చింతూరు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): తాగునీటి సమ స్యను పరిష్కరించాలని సీపీఎం ఆధ్వర్యంలో నారాయ ణపురం గ్రామస్థులు సోమవారం నీటి సరఫరా ట్యాంకువద్ద ఆందోళన చేశారు. సీపీఎం మండల కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడారు. రెండు నెల లుగా నారాయణపురంలో తాగునీటి సరఫరా నిలచి పోవడంతో గ్రామస్థులు అవస్థలు పడుతున్నారన్నారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏఒక్క అధికారి పట్టించుకోవడంలేదన్నారు. మౌలికసమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందని ఆయన ఆరోపించారు. నారాయణపురంలో వీధి దీపాలు వెలగడం లేదన్నారు. బుధవారం ఐటీడీఏ ముందు ధర్నా చేస్తామ ని వెంకట్ పేర్కొన్నారు. మండల కార్యదర్శి వర్గ సభ్యులు సురేష్, రాజయ్య, పంతులు, రాజు గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రారంభమైన యువజన ఉత్సవాలు

రాజవొమ్మంగి, జనవరి 6(ఆంధ్రజ్యోతి): యువజన ఉత్సవాలు పురస్కరించుకుని మండలంలోని నెల్లిమెట్ల గ్రామంలో యువక్రాంతి ఉత్సవసమితి వారి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. అనంతరం పలు టీమ్‌లు వాలీబాల్ పోటీల్లో తలపడ్డాయి. ఈ కార్యక్రమంలో ఈక గాంధీ, ఈక ఆదినారాయణ, ఈక చిన్ననాగరాజు, గుమ్మడి వెంకటరమణ, నైని రమేష్, మొర్రం మల్లిదొర, యువక్రాంతి ఉత్సవ సమితి సభ్యులు చల్లా శ్రీనివాస్, బొరగా రామకృష్ణ, కాకర నాని, కొనకం భీమరాజు, ఈరే రవికుమార్, తాము సూరిబాబు, ఈక శ్రీను పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్ఫూర్తితోనే అన్నా క్యాంటీన్‌లు

జిల్లా టీడీపీ అ ధ్యక్షుడు జ్యోతుల నవీన్

జగ్గంపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసినట్లు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. సోమవారం రాజస్థాన్‌కు చెందిన మార్వాడి కుటుంబం జగ్గంపేటలో స్థిరపడ్డ తిరుమల ఎలక్ట్రికల్స్, జితేందర్‌రాజ్ పురోహిత్ తల్లి రక్మదేవి వర్ధంతి సందర్భంగా ఆమె భర్త పిరా లాలజీ కుమారులు జాలం సింగ్, జీతు సింగ్, మనుమలు భరత్ సింగ్ చింటూ, నిఖిల్‌కుమార్ ఆర్థిక సహాయం ఈ అన్న క్యాంటీన్‌ను ప్రారంభించి పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షుడు పాలచర్ల నాగేంద్ర చౌదరి, మారిశెట్టి భద్రం, నీలం శ్రీను, మండపాక అప్పన్నదొర, వేములకొండ జోగారావు, దాపర్తి సీతారామయ్య, పైడిపాల సూరిబాబు, బద్ది సురేష్, డేగల సత్తిబాబు, అల్లు అంజిబాబు, మార్వాడీలు మోతీలాల్ తేజారాం, భరత్ మాలి, బెరరామ్‌చౌదరి, చంపల జిహితేష్, రాజ్ రోహిత్, ఛగన్నాల మాలి పాల్గొన్నారు.

పెళ్లి కానుక అందజేత

స్థానిక టీడీపీ కార్యాలయంలో కిర్లంపూడి మండలం సోమవరం గ్రామానికి తూము లావణ్య జ్యోతు ల శివ దంపతులకు గోనేడ గ్రామానికి చెందిన పార్వతి, నిమ్మల శివ దంపతులకు, వీరవరం గ్రామంలో జగపతినగరం గ్రామానికి చెందిన దేవి, మలిరెడ్డి వీరభద్రరావు దంపతులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెళ్లి కానుక అందజేశారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన వధూవరులకు రూ.20వేలు చొప్పన మూడు జంటలకు రూ.60వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో తోట రవి, తోట గాంధీ, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, వీరంరెడ్డి కాశిబాబు, చదరం చంటిబాబు, నీలం శ్రీను, తూము కుమార్, గుడాల రాంబాబు, మంచి కంటి శ్రీను తదతరులు పాల్గొన్నారు.


అన్నా క్యాంటీన్‌లో భోజనాలు వడ్డిస్తున్న జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్

రెవెన్యూ సిబ్బంది అవగాహన ర్యాలీ


పిజగన్నాథపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది

ప్రత్తిపాడు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పి.జగన్నాధపురంలో సోమవారం స్థానిక తహసీల్దార్ ఎం.సూర్యప్రభ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రీ సర్వేలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పుణ్యవతి, ఎంఆర్ఐ గోపాలకృష్ణ, టి. రాయవరం సర్పంచ్ తటవర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.తిమ్మాపురంలో

కిర్లంపూడి, జనవరి 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎస్.తిమ్మాపురంలో తహసీల్దార్ జె.చిరంజీవి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది భూ రీసర్వేపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతుల భూ సంబంధిత ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని భూ సమస్యలను దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఎస్.తిమ్మాపురం గ్రామాన్ని రీ సర్వేకు ఎంపిక చేశామన్నారు. ఈ రీసర్వేలో ఇద్దరు సర్వేయర్లతోపాటు ఒక వీఆర్వో బృందంగా పాల్గొని రోజుకి 20 ఎకరాలు సర్వే చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో రీ సర్వే డీటీ ఆర్.శ్రావణి, మండల సర్వేయర్ షేక్ బషీర్, వీఆర్వో ఐ.ప్రసాద్, ఎన్.రమణ, మురళి, శ్రీలక్ష్మి, వి.దైవసహాయం, ఇమ్మానుయేలు, సింగం దేవి, సిబ్బంది పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌కు ఐదు అర్జీలు

గండేపల్లి, జనవరి 6(ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు వివిధ సమస్యలపై ఐదు అర్జీలు వచ్చినట్లు ఎంపీడీవో నాతి బుజ్జి తెలిపారు. వీటిని పరిశీలించి పరిష్కరిస్తామనారు. కార్యక్రమంలో ఎంఈవో నాయక్, ఏవో సద్గురుమూర్తి, ఏపీవో ఆర్.గంగాభవానీ, వెటర్నరీ డాక్టర్ ఎ.సుప్రియ, తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీ సంఘ నూతన కార్యవర్గం

ప్రత్తిపాడు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఆదివాసీ సంఘం నూతన అధ్యక్షుడు యామనపల్లి రాజులు, ప్రధాన కార్యదర్శిగా కూరాపు రామారావులు మరో 10 మంది కార్యవర్గసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన కోరాపు రామారావు సంఘ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడంపట్ల మండలంలోని ఆదివాసీలు ఆయనను అభినందించారు. అనంతరం అఖిలభారత ఆదివాసీ ఉద్యోగుల జాతీయ అధ్యక్షుడు దేవరకొండ వెంకటేశ్వర్లు రూపొందించిన డైరీని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆవిష్కరించారు.

మోతుగూడెంలో నటీనటుల సందడి

మోతుగూడెం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రంగస్థల నటుడు దర్శకుడుగా రాణిస్తున్న బోయినపల్లి వెంకటస్వామి ప్రముఖ సుప్రసిద్ధ నటులు అయినటువంటి నాజర్, నందిత దాసులతో కలిసి నది చిత్రంలోని కొన్ని ముఖ్యమైన్న సన్నివేశాలు మోతుగూడెం పరిసరాల్లో జరిగాయి. వెంకట్‌స్వామి ప్రస్తుతం హైదరాబాద్‌లో అద్వైత్ థియేటర్ ద్వారా ఎంతోమంది ఔత్సాహిక నటీనటులకు యాక్టింగ్ ట్రైనింగ్ అందిస్తున్నారు. స్కూల్స్‌లో విద్యార్థుల కోసం థియేటర్ వర్క్‌షాప్స్ నిర్వహిస్తూ ఉంటారు. ఇప్పటివరకు అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి, జైల్, కుబుల్ హై వంటి చిత్రాల్లో నటించారు.


జలపాతాల వద్ద సంభాషిస్తున్న నటుడు నాజర్

మినీ గోకులం షెడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం


వీరవరంలో మినీ గోకులం షెడ్డు ప్రారంభిస్తున్న దృశ్యం

కిర్లంపూడి, జనవరి 6(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడి రైతుల సంక్షేమాభివృద్ధి కోసం మినీ గోకుల షెడ్లు మంజూరుకు శ్రీకారం చుట్టిందని కాకినాడజిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. మం డలంలోని వీరవరం గ్రామంలో సోమవారం జ్యోతుల నవీన్ మినీ గోకులం షెడ్డు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ఉపాధి హామీ పథకం కింద రాయితీ ఇచ్చి షెడ్లు నిర్మాణం చేస్తున్నామన్నారు. గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జడ్పీటీసీ తోట గాంధీ, ఎంపీడీవో హరికృష్ణ, వీరంరెడ్డి కాశీబాబు, చదరం చంటిబాబు, జీను మణిబాబు, అడప భరత్‌బాబు, నీలం శ్రీను, తూము కుమార్, అనుకుల శ్రీకాంత్, సుబ్బారావు, గోడె బాల, జ్యోతుల రాంబాబు, బొజ్జపు శ్రీను, సూరిబాబు, సర్పంచ్ బొజ్జమ్మ పాల్గొన్నారు.

లోకేశ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

● ఎమ్మెల్యే సత్యప్రభ


ప్రత్తిపాడులో ఎమ్మెల్యేను కలిసిన నారా లోకేష్ ఫౌండేషన్ ప్రతినిధులు

ప్రత్తిపాడు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): నారా లోకేష్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రశంసించారు. లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు, స్థానిక ఫౌండేషన్ అధ్యక్షుడు అడపా జగదీష్, రూరల్ అధ్యక్షులు మండపాక నాగబాబు, మండపాక సాయిరాంలు సోమవారం ప్రత్తిపాడులో ఎమ్మెల్యే సత్యప్రభను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సత్యప్రభ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది పేదవారికి అండగా ఉంటుందని ఫౌండేషన్ బృందానికి అభినందనలు తెలిపారు. అనంతరం ప్రత్తిపాడులోని వంటల నిపుణుడు పోలిశెట్టి బాలయ్య గుండెపోటుతో మృతి చెందడంతో ఎమ్మెల్యే సత్యప్రభ బాలయ్య తనయులు దొరబాబు, సోదరులను పరామర్శించారు. ఆమె వెంట కొమ్ముల కన్నబాబు, యాళ్ళజగదీష్, పోలిశెట్టి శ్రీను, రావూరి తాతాజీలు ఉన్నారు.

స్త్రీల సమస్యలకు నివారణ చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారావు

ఏలేశ్వరం, జనవరి6 (ఆంధ్రజ్యోతి): స్త్రీలలో సంభవించే వివిధ సమస్యల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు అంశాలపై సదస్సు నిర్వహించారు. సోమవారం స్థానిక సాయి శుభ రెసిడెన్సీలో బేసిక్ మెడికల్ ప్రొవేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్ర దేశ్ శాఖ నేతృత్వంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈకార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ప్రత్తిపాడు దేవర్ష్ ఆసుపత్రి వైద్యులు అంజి నాయక్, విజయ విచ్చేసి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కిడ్నీలో రాళ్ల సమస్య, స్త్రీలలో పీసీ ఒడీ సమస్యలనివారణ మార్గాలు, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు అంశాలను క్లుప్తంగా వివరించారు. కృష్ణారావు మాట్లాడుతూ గ్రామీ ణ వైద్యులు చట్టబద్దత పలు అంశాలను ప్రభుత్వం దృషికి తీసుకువెళ్తామన్నారు. రామలక్ష్మణరావు, సిరికి శ్రీను, ఆకువీటి శ్రీనివాస్ కుమార్ శ్యామ్‌కుమార్, చందక దుర్గా శంకర్, సతీష్ ఉన్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన మత్స్యకారులు


కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న మత్స్యకారులు

తొండంగి, జనవరి 6(ఆంధ్రజ్యోతి): తీర ప్రాంతంలో విస్తరించిన ఫార్మా పరిశ్రమల కారణంగా నష్టపోతున్న తమకు జీవనోపాధికి తగిన సహాయం అందేవిధంగా చూడాలంటూ మండల మత్స్యకార నేతలు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో టీడీపీ జిల్లా మత్స్యకార నాయకులు కోడ వెంకటరమణ, మండల టీడీపీ అధ్యక్షులు చొక్కా అప్పారావు, కాశీశ్వర్రావు, గంటా లక్ష్మణ్, సూరాడ రాంబాబు, ముత్తి రమణ, యజ్జల రమణ; బడే మంగ, జగన్నాదం, మణికుమార్ తదితరులు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు.

సిటీ కేబుల్ ఎండీ కుటుంబానికి యనమల పరామర్శ


సిటీ కేబుల్ ఎండీ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న యనమల

తునిరూరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): తునికి చెందిన సిటీ కేబుల్ ఎండీ, ప్రముఖ వ్యాపారవేత్త చోడిశెట్టి త్రిమూర్తిస్వామిని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు పరామర్శించారు. త్రిమూర్తి స్వామి కుమారుడు ఇటీవల గుండెపోటుతో మరణించడంతో యనమల కార్యకర్తలతో ఎస్.అన్నవరం గ్రామంలో త్రిమూర్తి స్వామి ఇంటి వద్ద పరామర్శించారు. యనమల వెంట స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఉన్నారు.

అడవులు నాశనం చేస్తే నేరమే

● కూనవరం అటవీశాఖాధికారి కరుణాకరణ్

కూనవరం, జనవరి 6(ఆంధ్రజ్యోతి): అడవుల్లో నిప్పు అంటించడం, అడవులను నాశనం చేయడానికి ప్రయత్నిస్తే అది నేరమే అవుతుందని కూనవరం అటవీశాఖాధికారి కరుణాకరణ్ అన్నారు. ఈసందర్భంగా ప్రజలకు ఆయన అడవులపై అవగాహన కల్పించారు. కొంతమంది ఆకతాయిగా అడవులకు నిప్పంటిస్తున్నారని దీనివల్ల అడవులు అగ్ని ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు. అడవులు కాలిపోతే వర్షాలు కూడా పడవన్నారు. అడవులను కాపాడుకోవడం ప్రతీఒక్కరి బాధ్యత అన్నారు. చుట్టుపక్కల అడవులు కాలిపోతుంటే ప్రజలు అటవీశాఖాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వేసవి వస్తే అటవీ జంతువులు నీళ్ల కోసం మైదాన ప్రాంతాలకు వస్తాయని వాటికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందన్నారు. అడవి జంతువులకు ఉచ్చు లు, కరెంటుపెట్టడం వేటాడడం నేరమన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది అనిల్‌కుమార్, సాయివెంకటరమణ, జంపన్న, నాగలక్ష్మి కాంతారావు, శివుడు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కొల్లు సత్తిబాబు

వైసీపీ కన్నా మెరుగైన అభివృద్ధి

టీడీపీ పాలనను ప్రశంసించిన వైసీపీ సర్పంచ్

శంఖవరం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ఎన్‌డీఏ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి చెందుతుందని వైసీపీ ప్రభుత్వం కన్నా మెరుగైన నిధులు పంచాయతీలకు వస్తున్నాయని గత ప్రభుత్వంలో వైసీసీ బలపరచగా గెలుపొందిన సర్పంచ్ కొల్లు సత్తిబాబు అన్నారు. సోమవారం కత్తిపూడిలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పంచాయతీలు నిధులు లేక అభివృద్ధి కుంటుపడిందని చంద్రబాబు ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అనంతరం గ్రామంలో చోట్ల సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మించాలని జనసేన నేతలు కరణం సుబ్రహ్మణ్యం, గాబు సుభాష్‌లు గ్రామసభ దృష్టికి తీసుకొచ్చారు. టీడీపీ నేతలు కంచిబోయిన శ్రీను, కేశంగి జనార్థన్, కొయ్యా రమణ, కందా గోవిందు, దూది సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

'ఆదిత్య' సివిల్ విభాగంలో అతిథి ఉపన్యాసం

గండేపల్లి, జనవరి 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం కెఎల్ యూనివర్శిటీలో అసోసియేట్ ప్రొఫెసర్, సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ పి.పోలురాజు నేతృత్వంలో విద్యార్థులకు అతిథి ఉపన్యాసాలు నిర్వహించారు. మిక్సింగ్, ప్లేసింగ్ కాంక్రీట్, డ్యూరబిలిటీ సమయంలో ఫీల్డ్ మిస్టేక్స్, కాంక్రీట్ మిక్సింగ్, రెట్రో ఫిట్టింగ్ టెక్నిక్స్ ఉపయోగించే విధానాలు వివరించారు.

ప్రగతిలో స్ట్రైడ్స్ 2025 నిర్వహణ

గండేపల్లి, జనవరి 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నికల్ ఫెస్ట్ స్ట్రైడ్స్ 2025ను ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని ఈనెల 11న సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తామని కళాశాల చైర్మన్ డాక్టర్ పి.కృష్ణారావు తెలిపారు. 8న సివిల్ విభాగం ఎలెవేర్ 2025, ఈసీఈ విభాగం ఇజైన్ 2025, సీఏఐ విభాగం ఇ బిగ్నా 2025, 9న ఈఈఈ విభాగం ఎక్సల్ట్ 2025, సీఎస్ఎం విభాగం ఇ ఆర్టిఫ్యాక్ట్ 2025, ఐటీ విభాగం ఎప్రోజైన్ 2025, 10న మెకానికల్ విభాగం ఎరుడైట్ 2025, సీఎస్ఈ విభాగం ఎప్రోజైన్ 2025, సీఎస్‌డి విభాగం ఇ డాటమ్ 2025, 11న భోగి, సంక్రాంతి నిర్వహిస్తామన్నారు.

ప్రజా సంకల్పవేదిక రాష్ట్ర అడిషనల్ సెక్రటరీగా నాగేశ్వరరావు

జగ్గంపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంకల్పవేదిక రాష్ట్ర కమిటీ సమావేశాన్ని ఆదివారం గుంటూరులో నిర్వహించారు. వేదిక అవినీతి నిరోధక విభాగం రాష్ట్ర అడిషనల్ సెక్రటరీగా జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామానికి చెందిన సైతన నాగేశ్వరరావు నియమితులయ్యారు. ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర కమిటీ నియామకం సందర్భంగా అధ్యక్షుడు మదిరె రంగ సాయిరెడ్డి నూతన కమిటీ సభ్యు లకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం నూతన సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కమిటీ రెండు సంవత్సరాలు కొనసాగుతుందని తెలిపారు.

1200లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రత్తిపాడు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ పి. శివప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం సోమవారం కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1200లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. స్థానిక ఎక్సైజ్ ఎస్ఐ వంశీరామ్ ఈ దాడుల్లో పాల్గొన్నారు.

శరభవరంలో ఇరువర్గాల ఘర్షణ

● ఎంపీటీసీకి గాయాలు

ప్రత్తిపాడు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలలోని శరభవరం గ్రామంలో ఇరువర్గాల మధ్య సోమవారం వివాదం చోటుచేసుకుని ఘర్షణకు దారి తీసింది. ఈ సంఘటనలో శరభవరం ఎంపీటీసీ అమరాది కాశీ విశ్వనాథ్ గాయపడ్డారు. శరభవరంలో సోమవారం ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో సర్పంచ్ అమరాది వెంకటాప్రు, ఎంపీటీసీ అమరాది కాశీ విశ్వనాథ్ వర్గీయుల మధ్య వివాదం చోటు చేసుకుంది. సభ ముగిసిన తర్వాత కాశీవిశ్వనాథ్ ఇంటి వద్ద జరిగిన గొడవలో ఎంపీటీసీకి గాయాలయ్యాయి. దీంతో ఎంపీటీసీని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రత్తిపాడు వైసీపీ ఇన్‌చార్జ్ ముద్రగడ గిరిబాబు, ఎంఎంఆర్ ట్రస్టు చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు తదితరులు ఎంపీటీసీని పరామర్శించి దాడిపై ఆరా తీశారు.

వృద్ధులకు దుప్పట్లు, భోజనం పంపిణీ

తునిరూరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): తుని వాకర్స్ హెల్త్‌క్లబ్ అధ్యక్షుడు వాకర్ డీఎస్ మూర్తి తల్లి వెంకట రమణమ్మ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఫీడర్ రోడ్‌లో పేద వృద్ధులకు దుప్పట్లు, భోజనం పంపిణీ చేశారు. చలికాలంలో దుప్పట్లు పంపిణీ వృద్ధులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పాస్ట్ గవర్నర్ చదరం శివాజీ అన్నారు. కుందెం సత్యనారాయణ, ధన్యం రాజు సత్యసాయి, బీడీవీ ప్రసాద్, ప్రభావతి, వాడపల్లి శ్రీనివాస్, పర్వత బాబురావు, డేనియల్ జోసఫ్ పాల్గొన్నారు.